తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY
సంపుటి : 22 సంచిక : 317 | గురువారం అక్టోబర్ 24 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

ప్రభాస్ బర్త్‌డే స్పెషల్ వచ్చేసింది.. 'రాజాసాబ్' సర్‌ప్రైజ్ ఇదే

8 లో..

ఇదండీ..కబురు..





# కాళేశ్వరంపై కొనసాగిన విచారణ

- డ్యామ్ సేఫ్టీపై కమిషన్ ప్రశ్నల వర్షం
- కమిషన్ ముందుకు ఈఎన్‌సీ నాగేందర్

**కబురు, హైదరాబాద్ అక్టోబర్ 23**

కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ కొనసాగుతోంది. బుధవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ ఈఎన్‌సీ నాగేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేందర్‌పై కాళేశ్వరం కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించింది. దాదాపు మూడు గంటల పాటు 130కి పైగా ప్రశ్నలు వేసినట్లు తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పూర్తి అయినట్లు ఇచ్చిన సర్టిఫికెట్‌లో నిబంధనలు పాటించలేదని నాగేందర్ తెలిపారు. రామగుండం ఈఎన్‌సీ చేతిలోనే మూడు బ్యారేజీలు నడిచినట్లు కమిషన్ ముందు చెప్పారు. మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం వల్లే బ్యారేజీలలో లీకేజీలు జరిగాయా అని.. గేట్స్ ఆపరేషన్ ఎవరి ఆధ్వర్యంలో జరుగుతాయి? నీళ్లను ఎవరు స్టోరేజ్ చేయమన్నారని కమిషన్ ప్రశ్నించింది. అలాగే వరదల సమయంలో గేట్లు ఓపెన్ చేయకూడదని ఎవరు ఆదేశించారని నాగేందర్‌ను క్వశ్చన్ చేసింది. పరిమితికి మించి మ్యారేజీలలో నీళ్లను స్టోర్ చేయమని ఎవరు ఆదేశించారని కమిషన్ అడిగింది. మెయింటెనెన్స్ అండ్ ఆపరేషన్ డిపార్ట్‌మెంట్ మాన్యువల్ ప్రిపేర్ చేసిందా అంటూ ఈఎన్‌సీ నాగేందర్‌ను కాళేశ్వరం కమిషన్ ప్రశ్నించింది. రామగుండం ఈఎన్‌సీ నిబంధనలు పాటించలేదని కమిషన్ ముందు ఈఎన్‌సీ నాగేందర్ చెప్పినట్లు తెలుస్తోంది. రామగుండం ఈఎన్‌సీ స్టేట్ అండ్ సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ నిబంధనలు పాటించలేదన్నట్లుగా కమిషన్ ముందు చెప్పారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం వల్లనే మూడు బ్యారేజీలు డ్యామేజ్ అయ్యాయా అని కమిషన్ ప్రశ్నించగా.. 2021 జనవరి వరకు ఆపరేషన్ సైన్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేకమైన సిబ్బంది లేరని కమిషన్ ముందు నాగేందర్ తెలిపారు. 2021 జనవరిలో ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ టీం ఫామ్ అయిన తర్వాత రామగుండం ఈఎన్‌సీకి రిపోర్టు ఇచ్చామని తెలిపారు. ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ ఇచ్చిన రిపోర్ట్స్ పై ఎలాంటి యాక్షన్ రామగుండం ఈఎన్‌సీ తీసుకోలేదన్నారు. ఓ అండ్ ఎం ఇన్స్ట్రక్షన్ రిపోర్టును కమిషన్‌కు ఈఎన్‌సీ నాగేందర్ సబ్మిట్ చేశారు. సీడబ్ల్యూసీ మాన్యువల్ నిబంధనలు ఫాలో చేశారని కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఫాలో చేయలేదని నాగేందర్ సమాధానం ఇచ్చారు. డ్యామ్ సేఫ్టీ నిబంధనలు పాటించారని అధికారులను కాళేశ్వరం కమిషన్ అడిగింది. నిర్మాణ సంస్థలు అగ్రిమెంట్ ఆపరేషన్స్ ప్రోటోకాల్ డ్యామ్ సేఫ్టీ ఆక్ట్ ఫాలో అయ్యారా అన్న ప్రశ్నకు కాలేదని నాగేందర్ సమాధానం చెప్పారు.

మిగతాద్ది 2 లో

# ఉగ్రవాదంపై పోరుకు

## ప్రపంచం ఏకతాటిపై నిలవాలి



- ద్వంద్వ ప్రమాణాలు మంచివి కావు
- పరోక్షంగా చైనాను ఉద్దేశించి మోడీ వ్యాఖ్యలు

ఉగ్రవాదంపై పోరుకు యావత్ ప్రపంచం ఏకతాటిపై నిలవాలని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దీనిపై ద్వంద్వ ప్రమాణాలకు తావీయరాదని పరోక్షంగా చైనా తీరును ఎండగట్టారు.

**కబురు,మాస్కో, అక్టోబర్ 23**

కజాన్‌లో జరుగుతున్న 16వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో మోదీ మాట్లాడుతూ, ఉగ్రవాదం అనే తీవ్ర సమస్యను కలిసికట్టుగానే ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. ఇలాంటి అంశాల్లో ద్వంద్వ ప్రమాణాలు సరికాదన్నారు. ఉగ్రవాదం, ఉగ్రవాదులకు నిధుల సరఫరా అనేవి చాలా తీవ్రమైన సమస్యలు. వీటిని చాలా సమర్ధవంతంగా ఎదుర్కోవాలి. ఇందుకు అంతా కలిసికట్టుగా పనిచేయాలి' అని మోదీ సూచించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర నేరుగా ఏ దేశం పేరును ప్రస్తావించకపోయినప్పటికీ ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్థాన్‌కు చైనా ఆర్థిక సహాయాన్ని ఎండగట్టారు. ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే రాడికలైజేషన్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. యువతను అతివాదులుగా మారేందుకు ప్రేరేపించడాన్ని సమష్టిగా ప్రపంచదేశాలు అడ్డుకోవాలని అన్నారు. అంతర్జాతీయ తీవ్రవాదంపై యూఎన్ కాంప్రహెన్సివ్ కన్వెన్షన్‌లో ప్రస్తావించిన పెండింగ్ అంశాలపై కూడా అంతా కలిసికట్టుగా పనిచేయాలని సభ్యదేశాలకు మోదీ పిలుపునిచ్చారు. సైబర్ సెక్యూరిటీ అనేది కీలకమని, సైబర్ సెక్యూరిటీ, సేఫ్, సెక్యూర్ ఏఐపై అంతర్జాతీయ రెగ్యులేషన్స్‌పై సభ్యదేశాలు కలిసకట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, డబ్ల్యూటీఓ వంటి గ్లోబల్ సంస్థల్లో కూడా ఎప్పటికప్పుడు సంస్కరణలు తెచ్చేందుకు ముందుకు రావాలని సూచించారు.

మిగతాద్ది 2 లో

## కొండా సురేఖపై నాగార్జున పరువు నష్టం దావా ఎపిసోడ్‌లో బిగ్ ట్విస్ట్



2 లో

**కబురు, హైదరాబాద్ అక్టోబర్ 23**

తెలంగాణ మంత్రి కొండా సురేఖపై సినీ నటుడు నాగార్జున వేసిన పరువు నష్టం దావా పిటిషన్?పై నాంపల్లి స్పెషల్ కోర్టులో బుధవారం(అక్టోబర్ 23, 2024) విచారణ జరిగింది. కొండా సురేఖ తరపున అడ్వకేట్ గుర్మిత్ సింగ్ వకాలత్ ఫైల్ చేశారు. తదుపరి విచారణను అక్టోబర్ 30కి నాంపల్లి స్పెషల్ కోర్ట్ వాయిదా వేసింది.

## తెలంగాణలో శాంతి భద్రతలు క్షీణించాయి



**కబురు, హైదరాబాద్ అక్టోబర్ 23**

తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించాయని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వం పోలీసులను స్వేచ్ఛగా పనిచేయనివ్వడంలేదని ఆరోపించారు.

2 లో

## నిర్బంధాల మధ్య ప్రజాభిప్రాయసేకరణ.. అప్రజాస్వామికం

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో నిర్మించ తలపెట్టిన అదానీ-అంబుజా సిమెంట్ పరిశ్రమపై నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణకు భారాస నేతలు వెళ్లకుండా అడ్డుకోవడం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు.



2 లో

## నీ తాటాకు చప్పళ్లకు భయపడే వాళ్లం కాదు



- నోటీసులకు నోటీసులతోనే సమాధానం ఇస్తున్నా
- నువ్వెంత సుద్దపూసో ..ప్రజలకు తెలుసు
- కెటిఆర్ నోటీసులపై బండి సంజయ్ ఘాటు సమాధానం

**కబురు, హైదరాబాద్ అక్టోబర్ 23**

లీగల్ నోటీసులతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పంపిన లీగల్ నోటీసులపై ఆయన స్పందించారు. నన్ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీసులు ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోంది. తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు. నాపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆరే. అందుకు బదులుగానే నేను మాట్లాడాను. ఆయన బాగోతం ప్రజలకు తెలుసు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఏం జరిగిందో, ఆ కేసులను ఏ విధంగా నీరుగార్చారో తెలుసు. ఇప్పటి వరకు మాటకు మాటతోనే బదులిచ్చాను. లీగల్ నోటీసులకు నోటీసులతోనే బదులిస్తా. మేం చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించే వ్యక్తులం. చట్టం, న్యాయం ప్రకారం ముందుకు వెళ్తాం అని అని బండి సంజయ్ పేర్కొన్నారు. తన పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ కేంద్రమంత్రి బండిసంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసు పంపిన విషయం తెలిసిందే. తాజాగా కేటీఆర్ లీగల్ నోటీసుపై కేంద్రమంతి ఘాటైన జవాబిచ్చారు. తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు. రాజకీయంగా ఎదుర్కోలేక నోటీసులా.. విమర్శలకు నోటీసులే సమాధానమా.. అయితే నీకు నోటీసులు పంపుతా... కాచుకో.

మిగతాద్ది 2 లో

## పులివెందుల వద్ద లోయలో పడిన ఆర్టీసీ బస్సు..

# 25 మందికి గాయాలు

**కబురు,వేంపల్లి అక్టోబర్ 23**

వైఎస్ఆర్ జిల్లా పులివెందుల సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు 30 అడుగుల లోయలో పడింది. కదిరి నుంచి పులివెందులకు వస్తుండగా ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో 25 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను పులివెందుల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది.కదిరి నుంచి బయల్దేరిన ఆర్టీసీ బస్సు.. పులివెందుల సమీపంలోని డంపింగ్‌యార్డు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించే క్రమంలో డ్రైవర్ బ్రేకులు వేశారు. దీంతో బస్సు స్కిడ్ అయి చెట్లను తాకుతూ పక్కనే



ఉన్న లోయలో పడిపోయింది. క్షతగాత్రులను తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం


# అధిక జనాభా వరమా!



కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి ఇష్టమున్నా లేకున్నా జనాభా అంశంపై చర్చ ఊపందుకుంది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ మరో ఏణ్ణర్థంలో ప్రారంభం కావాల్సిన నేపథ్యంలో ఈ చర్చ ఎంతో అవసరమైనదీ, తప్పనిసరైనదీ. అయితే ఇందులో ఇమిడివున్న, దీనితో ముడిపడివున్న అనేకానేక ఇతర విషయాలను కూడా స్పృశిస్తే ఈ చర్చ అర్ధవంతంగా ఉంటుంది.తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామూహిక వివాహాల సందర్భంగా సోమవారం కొత్త దంపతుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ, '2026లో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజన పుణ్యమా అని చిన్న కుటుంబానికి బదులు ఎక్కువమంది సంతానాన్ని కనాలని ఆశీర్వదించే రోజులొచ్చేశాయి' అని వ్యాఖ్యానించటం గమనించదగ్గది. తెలుగునాట అష్టయిశ్వర్యాలు లభించాలని దంపతులను ఆశీర్వదించినట్టే తమిళగడ్డపై కొత్త దంపతులకు 16 రకాల సంపదలు చేకూరాలని ఆకాంక్షించటం సంప్రదాయం. ఆ ఆకాంక్షను పొడిగించి ఎక్కువమంది పిల్లల్ని కనాలని ఆశీర్వదించాల్సి వస్తుందన్నది ఆయన చమత్కారం. ఆ మాటల వెనక ఆంతర్యం చిన్నదేమీ కాదు. పునర్విభజన ప్రక్రియ పూర్తయ్యాక లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న 543 స్థానాలూ అమాంతం 753కు చేరుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. అంటే ఒక్కసారిగా 210 స్థానాలు పెరుగుతాయన్న మాట! ఆ నిష్పత్తిలో శాసన సభల్లో సైతం సీట్ల పెరుగుదల ఉంటుంది. జనాభా పెరుగుదల రేటులో తీవ్ర వ్యత్యాసాలు కనబడుతున్న నేపథ్యంలో అధిక జనాభాగల ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ లోక్‌సభ స్థానాలూ... ఆ పెరుగుదల అంతగా లేని దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ సంఖ్యలో స్థానాలూ వస్తాయన్నది ఒక అంచనా. మరో మాటలో చెప్పాలంటే జనాభా నియంత్రణపైనా, విద్యపైనా, ఆర్థికాభివృద్ధిపైనా పెద్దగా దృష్టి పెట్టని రాష్ట్రాలు లాభపడబోతున్నాయన్నమాట! దేశంలో చివరిసారిగా 1976లో పునర్విభజన జరిగింది. ఈ ప్రక్రియ క్రమం తప్పకుండా చేస్తే సమస్యలకు దారి తీయొచ్చన్న కారణంతో 42వ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చి పునర్విభజన ప్రక్రియను 2000 వరకూ స్తంభింపజేశారు. అయితే 2001లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల పరిధిలోని ప్రాంతాల హేతుబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు. దాని ప్రకారం లోక్‌సభ స్థానాల సంఖ్య, వాటి పరిధి 2026 తర్వాత జరిగే జనగణన వరకూ మారదు. అయితే ఆ పరిధిలోని అసెంబ్లీ స్థానాలను హేతుబద్ధీకరించవచ్చు. దాని పర్యవసానంగా ఉమ్మడి ఏపీ అసెంబ్లీలోని 294 స్థానాల సంఖ్య మారకపోయినా ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల్లో జిల్లాలవారీగా సీట్ల సంఖ్య మారింది. అన్ని రాష్ట్రాల్లోనూ ఇలాగే జరిగింది.ప్రతి రాష్ట్రానికీ దాని జనాభా నిష్పత్తికి అనుగుణంగా లోక్‌సభలో ప్రాతినిధ్యం కల్పించాలని మన రాజ్యాంగం నిర్దేశిస్తోంది. దేశంలో ప్రతి ఒక్కరి ఓటు విలువా ఒకేవిధంగా ఉండాలన్నది దీని ఆంతర్యం. 2021లో జరగాల్సిన జనగణన కరోనా కారణంగా వాయిదా వేయక తప్పలేదని కేంద్రం ప్రకటించింది. కనుక వాస్తవ జనాభా ఎంతన్నది తెలియకపోయినా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలోని సాంకేతిక బృందం ఇచ్చిన నివేదిక ఆధారంగా ఆ సంఖ్యను 142 కోట్లుగా లెక్కేస్తున్నారు. రాష్ట్రాలవారీగా జనాభా ఎంతన్న అంచనాలు కూడా వచ్చాయి. దాన్నే పరిగణనలోకి తీసుకుంటే ఉత్తరప్రదేశ్ నుంచి ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాలు 80 కాస్తా 128కి చేరుతాయి. బిహార్‌కు ఇప్పుడు 40 స్థానాలున్నాయి. అవి 70కి ఎగబాకుతాయి. అలాగే మధ్యప్రదేశ్‌కు ఇప్పుడున్న 29 నుంచి 47కూ, రాజస్థాన్‌కు ప్రస్తుతం ఉన్న 25 కాస్తా 44కు పెరుగుతాయని అంచనా. మహారాష్ట్రకు ప్రస్తుతం 48 ఉండగా అవి 68కి వెళ్లే అవకాశం ఉందంటున్నారు. కానీ అదే సమయంలో జనాభా నియంత్రణలో విజయం సాధించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పెరిగే సీట్ల సంఖ్య స్వల్పంగా ఉంటుంది. దేశ జనాభా వేగంగా పెరుగుతున్నదనీ, ఇదే కొనసాగితే భవిష్యత్తులో అందరికీ చాలినంత ఆహారం లభ్యం కావటం అసాధ్యమన్న అభిప్రాయం ఒకప్పుడుండేది. ఎమర్జెన్సీ రోజుల్లో బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించిన ఉదంతాలకు లెక్కేలేదు. మొత్తంగా జనాభా పెరుగుతూనే ఉన్నా, ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశం మనదే అయినా గడిచిన దశాబ్దాల్లో పెరుగుదల రేటు తగ్గింది. ఈ తగ్గుదల సమంగా లేదు. దక్షిణాది రాష్ట్రాల్లో అధికంగా, ఉత్తరాది రాష్ట్రాల్లో స్వల్పంగా నమోదవుతోంది. ఉదాహరణకు 1951లో తమిళనాడు జనాభా బిహార్ కంటే స్వల్పంగా అధికం. 6 దశాబ్దాల తర్వాత బిహార్ జనాభా తమిళనాడుకన్నా ఒకటిన్నర రెట్లు ఎక్కువ!దక్షిణాదిన జనాభా పెరుగుదల పెద్దగా లేకపోవటానికి ఆర్థికాభివృద్ధి, స్త్రీలు బాగా చదువుకోవటం, దారిద్ర్యం తగ్గటం ప్రధాన కార ణాలు. దేశ జనాభాలో 18 శాతంగల దక్షిణాది రాష్ట్రాలు దేశ జీడీపీకి 35 శాతం వాటా అందిస్తున్నాయి. కుటుంబాల్లో స్త్రీల నిర్ణయాత్మక పాత్ర ఉత్తరాదితో పోలిస్తే పెరిగింది. కీలకాంశాల్లో ఉత్తరాది రాష్ట్రాలు ఘోరంగా విఫలమయ్యాయి. ఈ వైఫల్యం వరం కావటం న్యాయమేనా? స్టాలిన్ మాటల ఆంతర్యం అదే. మరికొందరు నేతలు జనాభా పెంచమంటూ ముసిముసి నవ్వులతో భల్లో చెబుతున్నారు. ఇది నవ్వులాట వ్యవహారం కాదు. పునరుత్పాదక హక్కు పూర్తిగా మహిళలకే ఉండటం, అంతిమ నిర్ణయం వారిదే కావటం కీలకం. అసలు పునర్విభజనకు జనాభా మాత్రమే కాక, ఇతరేతర అభివృద్ధి సూచీలనూ, దేశ ఆర్థికాభివృద్ధిలో రాష్ట్రాల పాత్రనూ పరిగణనలోకి తీసుకోవటం అవసరం. ఈ విషయంలో విఫలమైతే దక్షిణాది రాష్ట్రాల్లో అసంతృప్తి పెరగటం ఖాయమని కేంద్రం గుర్తించాలి.

# ఈతవనంలో చిమ్మచీకటిలో పదిహేను గంటలు నరకయాతన.. చివరకీ..!

అతని వృత్తి కల్లు గీత.. నిత్యం కల్లు తీస్తే గానీ పూట గడవదు. రోజులాగే కల్లు గీసేందుకు ఈతచెట్టు ఎక్కాడు. అయితే కొద్దిపాటి వర్షానికి పట్టుతప్పి క్రిందపడిపోయాడు ఓ గీత కార్మికుడు. చిమ్మ చీకట్లలో సాయం అందక, చూసేవారు లేక నిస్సయాకస్థితిలో రాత్రంతా 15 గంటలపాటు నరకయాతన అనుభవించాడు. దట్టమైనా చెట్లపొదలు ఉండడం, ఎవ్వరూ చూడకపోవడంతో రాత్రంతా వనంలోనే ఉండిపోయాడు.పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేట గ్రామంలో ఈ దారుణం చోటు చేసుకుంది. ఎగోలపు నర్సయ్య గౌడ్ కల్లు గీత వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజువారిలాగే సోమవారం(అక్టోబర్ 21) రోజున కల్లు గీసేందుకి ఈత వనం లోకి వెళ్లాడు. కల్లు గీసేందుకు ప్రయత్నించగా ఈతచెట్టు నుండి జారి క్రింద పడ్డాడు. దీంతో అతని వెన్నెముకతో పాటుగా అవయవాలకు తీవ్రగాయాలు అయ్యాయి. చుట్టూ దట్టమైనా పొదలు ఉండడంతో నర్సయ్య గౌడ్‌ని ఎవ్వరూ చూడకపోయారు. రాత్రి సమయంలో దాదాపుగా



పదిహేనుగంటలు లేవలేని స్థితిలో నిస్సహాకంగా ఉండిపోయాడు.భారీ వర్షం కురవడంతో తడుస్తూ అర్తనాదాలు చేసిన రాత్రిపూట ఎవ్వరూ పట్టించుకోలేదు. ఉదయం ఎనిమిది గంటల సమయంలో అటువైపుగా వెళ్తున్న వారు గమనించి నర్సయ్య గౌడ్ కుటుంబ సభ్యులకి సమాచారం ఇచ్చారు. దీంతో గీత కార్మికుడిని వరంగల్ ఎంజీఎం అసుపత్రికి తరలించారు. వెన్నెముక, పట్టెముకలకు బలమైన గాయాలు కావడంతో కొనఉపిరితోపోరాడుతున్నాడు నర్సయ్య గౌడ్. కాగా, ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## నీ తాటాకు చప్పళ్లకు భయపడే వాళ్లం కాదు

మొదటిపేజీ తరువాయి
నువ్వు సుద్దపూస అనుకుంటున్నవా.. నన్ను అవమానిస్తూ మాట్లాడితేనే బదులిచ్చిన. మాటకు మాట... నోటీసుకు నోటీసుతోనే జవాబిస్తా అంటూ ఘాటుగా సమాధానం ఇచ్చారు. మాజీ మంత్రి కేటీఆర్ తనకు లీగల్ నోటీసు పంపినట్లు మీడియాలో చూసినట్లు తెలిపారు. లీగల్ నోటీసుతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీస్ ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోందని... స్పష్టం చేశారు. తనపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆరే అని చెప్పుకొచ్చారు. అందుకు బదులుగానే మాట్లాడినట్లు తెలిపారు.కేంద్రమంత్రి బండి సంజయ్‌కు మాజీ మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు నష్టం కలిగేంచేలా వ్యాఖ్యలు చేశారని .. వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదని హెచ్చరించారు. అక్టోబర్ 19న బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. తనపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్ తన నోటీసుల్లో పేర్కొన్నారు. తాను డ్రగ్స్ తీసుకుంటానని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డానని నిరాధారణ ఆరోపణలు చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తన తండ్రి కేసీఆర్ పేరును కూడా కేంద్రమంత్రి ప్రస్తావరించారని నోటీసుల్లో పేర్కొన్నారు.

## తెలంగాణలో శాంతి భద్రతలు క్షీణించాయి

మొదటిపేజీ తరువాయి
స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి బాగ్ అంబర్‌పేటలోని సాయిబాబా కాలనీలో ఇటీవల హత్యకు గురైన విశ్రాంత బ్యాంకు మేనేజర్ లింగారెడ్డి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. లింగారెడ్డి దంపతుల హత్య ప్రతి ఒక్కరిని కలచివేసిందన్నారు. పట్టపగలు వృద్ధ దంపతులను కిరాతకంగా హత్య చేశారని కేటీఆర్ అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పనిచేయని సీసీ కెమెరాలను మరమ్మతు చేయించాలని, అది చేతకాకపోతే తామే బాగు చేయిస్తామని తెలిపారు. తక్షణమే హోంశాఖ మంత్రిని నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## కొండా సురేఖపై నాగార్జున పరువు నష్టం దావా ఎపిసోడ్‌లో బిగ్ ట్విస్ట్

మొదటిపేజీ తరువాయి
మంత్రి కొండా సురేఖకు నాంపల్లి స్పెషల్ కోర్టు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. హీరో నాగార్జున వేసిన క్రిమినల్, పరువునష్టం దావా కేసులో వివరణ ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేసింది.అక్కినేని నాగ చైతన్య, సమంత విడిపోవడానికి కేటీఆర్ కారణమంటూ కొండా సురేఖ చేసిన కామెంట్స్‌పై నాగార్జున కోర్టును ఆశ్రయించారు. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. ఓపెన్ కోర్టులో నాగార్జున సహా సాక్షులుగా ఉన్న యార్లగడ్డ సుప్రియ, మెట్ల వెంకటేశ్వర్లు వాంగ్మూలాన్ని న్యాయమూర్తి ఇప్పటికే రికార్డు చేశారు. నాగార్జున అందించిన ఆధారాలను పరిగణలోకి తీసుకున్నారు. నాగార్జునపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి వివరణ ఇవ్వాలని కొండాకు జారీ చేసిన నోటీసుల్లో కోర్టు పేర్కొంది.

## నిర్బంధాల మధ్య ప్రజాభిప్రాయసేకరణ.. అప్రజాస్వామికం

మొదటిపేజీ తరువాయి
నల్గొండ జిల్లాలో భారాస నాయకులను అరెస్టు చేయడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వేచ్ఛగా జరగాల్సిన ప్రజాభిప్రాయ సేకరణను, నిర్బంధాల మధ్య నిర్వహించడం అప్రజాస్వామికమని విమర్శించారు. ప్రజాపాలన అంటూ నిర్బంధ పాలన కొనసాగించడం సిగ్గుచేటని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అక్రమంగా అరెస్టులు చేసిన భారాస నాయకులు, ప్రజా సంఘాల నేతలు, పర్యావరణవేత్తలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉగ్రవాదంపై పోరుకు ప్రపంచం ఏకతాటిపై నిలవాలి

మొదటిపేజీ తరువాయి
చర్చలు, దౌత్యానికి భారత్ బాసటగా నిలుస్తుందని, యుద్ధానికి కాదని ప్రధాని మరోసారి స్పష్టం చేశారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ఆహారం, నీరు, ఇంధనం, ఆరోగ్యం వంటి అంశాలు అన్ని దేశాలకు ప్రాధాన్యతాంశాలని అన్నారు. 'బ్రిక్స్' అంటే విభజన గ్రూప్ కాదని, పబ్లిక్ ఇంట్రస్ట్ గ్రూప్ అనే స్పష్టమైన సందేశాన్ని ప్రపంచ దేశాలకు మనం ఇవ్వాలని అన్నారు. బ్రిక్స్ భాగస్వామ్య దేశంగా కొత్త కొత్తదేశాలకు స్వాగతం పలికేందుకు ఇండియా సిద్ధంగా ఉందని మోదీ స్పష్టం చేశారు. అయితే ఇందుకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకోవాల్సి ఉంటుందన్నారు. బ్రిక్స్ వ్యవస్థాపక దేశాల అభిప్రాయాలను గౌరవించాల్సి ఉంటుందన్నారు. జోహెన్నెస్‌బర్గ్ సమ్మిట్‌లో అంగీకరించిన సిద్ధాంతాలు, ప్రమాణాలు, క్రైటీరియా, ప్రొసీజర్‌ను తూచ తప్పకుండా సభ్యదేశాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని దిశానిర్దేశర చేశారు. వెథర్స్ షెడ్యూల్ ఫాలో అయ్యారా అని ప్రశ్నించగా.. దానికి కూడా కాలేదనే ఈఎన్సీ సమాధానం చేశారు. మూడు బ్యారేజీలలో నీళ్లను నిల్వ చేశారా అని కమిషన్ ప్రశ్నించగా.. 2019 నుంచి మూడు బ్యారేజీలలో పరిమితి నీళ్లను నిలువ చేసినట్లు కమిషన్ ముందు నాగేందర్ వెల్లడించారు. ప్రమాదం జరిగే ముందు ఓ అండ్ ఎం పరిశీలన చేశారా అని.. బ్యారేజీలలో నీళ్లను నిలువ చేయాలని ఎవరు? ఆదేశించారంటూ కమిషన్ అడిగిన క్వశ్చన్‌కు... రామగుండం ఈఎన్సీకి మౌకిక ఆదేశాలు ఉన్నాయి అన్నట్లుగా కమిషన్ ముందు ఈఎన్‌సీ నాగేందర్ చెప్పుకొచ్చారు.

## కాళేశ్వరంపై కొనసాగిన విచారణ

మొదటిపేజీ తరువాయి
వెథర్స్ షెడ్యూల్ ఫాలో అయ్యారా అని ప్రశ్నించగా.. దానికి కూడా కాలేదనే ఈఎన్సీ సమాధానం చేశారు. మూడు బ్యారేజీలలో నీళ్లను నిల్వ చేశారా అని కమిషన్ ప్రశ్నించగా.. 2019 నుంచి మూడు బ్యారేజీలలో పరిమితి నీళ్లను నిలువ చేసినట్లు కమిషన్ ముందు నాగేందర్ వెల్లడించారు. ప్రమాదం జరిగే ముందు ఓ అండ్ ఎం పరిశీలన చేశారా అని.. బ్యారేజీలలో నీళ్లను నిలువ చేయాలని ఎవరు? ఆదేశించారంటూ కమిషన్ అడిగిన క్వశ్చన్‌కు... రామగుండం ఈఎన్సీకి మౌకిక ఆదేశాలు ఉన్నాయి అన్నట్లుగా కమిషన్ ముందు ఈఎన్‌సీ నాగేందర్ చెప్పుకొచ్చారు.

## హైదరాబాద్‌లో కుంగిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ రోడ్.. అర్ధరాత్రి జరిగిన ఘటనతో..



హైదరాబాద్‌లో మంగళవారం రాత్రి భారీగా నాలా రోడ్డు కుంగిపోయింది. గోషామహల్‌లో దారుసలామ్ నుంచి చాక్నావాడికి వెళ్లే రోడ్డు లో ప్లైవుడ్ దుకాణాల ముందు రోడ్డు కుంగిపోయింది. రోడ్డు కూలిపోయి అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో కుప్పకూలిపోయింది. మంగళవారం రాత్రి 2గంటల ప్రాంతంలో ఇది జరిగింది. అర్ధరాత్రి సమయం కావడంతో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. శివరేజ్ పెద్ద నాలా అతిపూరాతనమైనదని స్థానికులు చెప్తున్నారు. ప్రస్తుతం కుంగిన ప్రదేశానికి 200వందల మీటర్ల దూరంలో గతంలో కూడా నాలా రోడ్డు డ్రైనేజ్ లో కూలిపోయింది.2022 డిసెంబర్‌లోనూ ఈ మార్గంలో నాలా కూలిపోయిన ఘటన చోటు చేసుకుంది. కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలు నాలాలో పడిపోయాయి. నాలాపై ఉన్న దుకాణాలు కూడా నాలాలో కుప్పకూలాయి. అప్పటి ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన లైన్ ఇన్‌స్పెక్టర్

**పాల్వంచ: భద్రాద్రి జిల్లా పాల్వంచ సబ్ స్టేషన్ లైన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఇంటికి దొంగ కరెంట్ వాడుతున్నారని బాధితుడిని బెదిరించి వారి నుంచి రూ.26 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పాల్వంచ సబ్ స్టేషన్‌లో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి.**

# ఆత్మగౌరవ గోడ ప్రతులను ఆవిష్కరించిన మాల మహానాడు నాయకులు



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 23**
బాన్సువాడ పట్టణంలోని రోడ్డు భవనాల అతిథి గృహంలో బుధవారం మాల మహానాడు పొలిటికల్ జెఏసి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి గైని ప్రవీణ్ కుమార్ మండల నాయకులతో కలిసి మాలల ఆత్మగౌరవ సభ గోడప్రతులను మాలల సంఘం నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాలల పొలిటికల్ ఇంచార్జీ గైని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 27న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో వర్గీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న మాలల ఆత్మ గౌరవ సభకు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు దళిత సంఘ నాయకులు చింతల గంగాధర్, కౌన్సిలర్ దొనకంటి వెంకటేష్, మల్లూరు సాయిలు, బంగారు మైసయ్య, నర్సింలు, మన్నే చిన్న సాయిలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాపు సంఘ నిర్మాణ పనులను పరిశీలించిన కౌన్సిలర్ కాసుల రోహిత్



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 23**
బాన్సువాడ పట్టణంలోని మున్నూరు కాపు సంఘ భవనానికి ఎస్డిఎఫ్ నిధుల కింద 20 లక్షల రూపాయలతో నిర్మించే పనులను బుధవారం యూత్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ కాసుల రోహిత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ కృషితో మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని, ఎస్డిఎఫ్ నిధుల కింద 20 లక్షలు మంజూరు చేసినందుకు రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కోట్టం గంగాధర్, బిట్ల సురేందర్, దాసరి గంగాధర్, దాసరి జీవన్, రవీందర్, మున్నూరుకాపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బోధన్ లో ఉచితంగా చేప పిల్లల పంపిణీ...



**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్23..**
బోధన్ లో ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని గంగపుత్ర సొసైటీ సంఘాల వారీగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని పాండు చెరువు, చెక్కి తలాబ్ (బతుకమ్మ కుంట) ఈ రెండు చెరువులను కలిపి సుమారు 52వేల చేప పిల్లలను తహసిల్దార్ విఠల్ చేతుల మీదుగా చెరువులలో విడుదల చేశారు. ఈ సందర్బంగా గత ప్రభుత్వం నాసిరకమైన చేప పిల్లల్ని వేసి, చెరువులన్ని అల్లకల్లోలంగా మారిపోయాయని గంగపుత్రులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువగా ఫిలాబీ అనే చేప పిల్లలతో చెరువులు ఘోరంగా దెబ్బ తినడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత చేపల పంపిణీ కార్యక్రమంలో బొచ్చ, రవు, బంగారు తీగ లాంటి చేప పిల్లలు అందించడం పట్ల గంగపుత్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ సంతోష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వరుణ్, బోధన్ మత్స ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు కోట అబ్బయ్య, మాగిరి గంగాధర్ ఒంటి జడ భూమయ్య, నడిపి లక్ష్మయ్య,సుల్తాన్ సాయిలు, దాల్మంక శంకర్, వెండి లక్ష్మణ్, తోకల పోశెట్టి తదితరులు పాల్గొన్నారు

# గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి ని సన్మానించిన కౌన్సిలర్లు...

**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్23..**



నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డిని బోధన్ మున్సిపల్ కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో అంతిరెడ్డి రాజిరెడ్డిని బోధన్ మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీకాంత్ గౌడ్, ఇమ్రాన్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# దేగాం పీ.హెచ్.సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**– ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి..**
**జఅన్ని పీ.హీచ్.సీలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశం..**









**కబురు న్యూస్,నిజామాబాద్,అక్టోబర్ 23 :**
ఆలూర్ మండలం దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ విభాగాలను సందర్శించి పనితీరును పరిశీలించారు. ల్యాబోరేటరీ లో రక్త పరీక్షలు నిర్వహిస్తున్న విధానాన్ని గమనించి,టెక్నీషియన్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాధి నిర్ధారణ కోసం స్థానికంగానే యంత్రాలను వినియోగిస్తుండడాన్ని గమనించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే తరహాలో జిల్లా వ్యాప్తంగా అన్ని పీ.హెచ్.సీలలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తన వెంట ఉన్న జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీని ఆదేశించారు. మలేరియా,డెంగ్యూ వంటి వ్యాధుల నిర్ధారణ కోసం రాపిడ్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉన్నాయా అని పీ.హెచ్.సీ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి గది,ఓపి,ఇన్ పేషంట్ వార్డులను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. వాక్సిన్లను భద్రపరిచిన గదిని తనిఖీ చేసి,అవసరమైన ఔషధాలను శీతలీకరణలో ఉంచేందుకు ఫ్రిడ్జ్ లను వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. పాము కాటుకు గురైన వారికి వైద్య సేవలలో వినియోగించే యాంటీ వీనమ్ మెడిసిన్,అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే ఆక్సిజన్ సిలిండర్లను ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. కాగా,దేగాం ఆరోగ్య కేంద్రానికి సుమారు ఐదెకరాల సువిశాల విస్తీర్ణం కలిగిన ఆవరణ పచ్చదనంతో కూడి ఉన్నప్పటికీ,ఎక్కడికక్కడ పిచ్చి మొక్కలు,గడ్డి పెరిగిపోయి ఉండడాన్ని గమనించిన కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ఆరోగ్య కేంద్రాల పరిసరాలను శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. మలేరియా,డెంగ్యూ,విష జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులు తగ్గుముఖం పట్టినప్పటికీ,అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

# 29న నిజామాబాద్ కు బీసీ కమిషన్ బృందం రాక

**– కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి..**



**కబురు న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 23 :**
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు,ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం ఈ నెల 29న నిజామాబాద్ కు విచ్చేయనుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్,కామారెడ్డి ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఈ నెల 29 న నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్,తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీ.సీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు,అభ్యర్థనలను నేరుగా సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని,వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం,మెటీరియల్,సాక్ష్యాలను,సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ,సమర్పణలు,అభ్యర్థనలు,సలహాలు,ఆక్షేపణలను కమిషన్ కు నివేదించవచ్చని కలెక్టర్ సూచించారు.

# గర్భిణీలకు పౌష్టికాహారం అందించడంలో అంగన్వాడిలదే కీలక పాత్ర... ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి



**కబురు న్యూస్ కామారెడ్డి అక్టోబర్ 23**
గర్భిణీలు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించడంలో అంగన్వాడీలే కీలకపాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 59 అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి వచ్చిందని, త్వరలోనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. మహిళలు, బాలికల హక్కులపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని, అధికారులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బుడ్మి చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 23**




బాన్సువాడ మండలంలోని బుడిమి చౌరస్తాలో బుధవారం ఎస్సై మోహన్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారుల ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, ధ్రువపత్రాలు లేనివారికి జరిమాణాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మోహన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుళ్లు శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకిచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి...

**– సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు..**



**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్23..**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు పేర్కొన్నారు. బుధవారంబోధన్ పట్టణంలోని పీఆర్టీయూ భవన్ లో సీపీఐ(ఎం)పార్టీ 2వ ఏరియా మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఓటర్ కర్ సాయిలు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఇంకా అమలు చేయలేకపోవడం సరికాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు. రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు ప్రతి కుటుంబానికి వెంటనే ఇవ్వాలని అన్నారు. బోధన్ ప్రాంతంలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిపించాలని, ఫ్యాక్టరీ వల్ల డివిజన్లోని ప్రజలకు ఆర్థిక చేయూత లభిస్తుందని అన్నారు. రైతులకు, వ్యాపారులకు, నిరుద్యోగులకు ఆర్థిక భరోసా కలుగుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఈ సమస్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నిజాం షుగర్స్ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజలపై అనేక భారాలు వేస్తుందని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. అదే తరహాలో సామాన్యుడి ఆదాయం మాత్రం పెరగడం లేదని అన్నారు. కానీ దేశ సంపద మాత్రం ఈ దేశంలోని ధనవంతులకు దోచిపెట్టబడుతుందని అన్నారు. వారికి బిజెపి సర్కార్ పూర్తిగా సహకారం అందిస్తుందని అన్నారు. ఒకవైపు దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరుగుతుందని అన్నారు. దీనిని పరిష్కరించకుండా ఇంకా ప్రజలను మభ్య పెట్టడానికి కుల మతాల పేరుతో ప్రజల మధ్య వైశ్యమ్యాలను సృష్టిస్తుందని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తెలుసుకుని ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం బోధన్ ఏరియా కార్యదర్శిగా కామ్రేడ్ జంబిశెట్టి శంకర్ గౌడ్ ని ఎన్నుకున్నారు. ముందుగా గంగాధరప్ప చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏషాల గంగాధర్, ఎస్.కుమారస్వామి, కుప్రియాల బాలయ్య, జంగం గంగాధర్, వర్ని ఏరియా కార్యదర్శి నన్నేసాబ్, గోవింద్ సాగర్, ఎం.గంగారం తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల భర్తీకేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం





**– మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**కబురు న్యూస్,నిజామాబాద్ అక్టోబర్ 23 :**
రాష్ట్రంలో అధికారం వచ్చిన కేవలం 9 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ,వేల ఉద్యోగాలను భర్తీ చేస్తున్న ప్రభుత్వం తమదని మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిపేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ని గోనె రెడ్డి కళ్యాణ మండపంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు.మొదటగా అంతి రెడ్డి రాజిరెడ్డి,హాజరైన బోధన్ ఎమ్మెల్యేకు అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గజమాలతో స్వాగతం పలికారు.అనంతరం అంతిరెడ్డి రాజిరెడ్డిని తెలంగాణ



రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ ఆయనచే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ,నిరుద్యోగ భృతి ఉద్యోగాల భర్తీకాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని,పదేళ్లపాటు అధికారంలో ఉన్న టిఆర్ఎస్పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్రాష్ట్రంలోఒక్క ఉద్యోగాన్ని భర్తీ చేయకపోగానిరుద్యోగుల సమస్యలనుపరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు.నీళ్లు నిధులు నియామకాల పేరుతో అధికారంలోకి ఎక్కిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్లు పాలించిన రాష్ట్రంలో ఒక్క ఉద్యోగాన్ని కూడా ఇవ్వని చేతగాని దద్దమ్మ సీఎంకెసిఆర్ అని మండిపడ్డారు.అనంతరం పలువురు నూతన గ్రంథాలయ చైర్మన్ ను ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో ఉర్దూ అకాడమీ ఛైర్మెన్తాహెర్బిన్ హంధాన్,నూడా చైర్మన్ కేశ వేణు, సీనియర్ నాయకులు నరాల రత్నాకర్,గడుగు గంగాధర్, అరికెల నర్సారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బాలల, మహిళల హక్కుల పై అవగాహన సదస్సు



**కబురు న్యూస్, హుజురాబాద్/ ప్రతినిధి**
బాలల మరియు మహిళల హక్కులు, సాధికారత పై అవగాహన సదస్సు హుజురాబాద్ ఐకెపి కార్యాలయంలో బుధవారం మండల సమైక్య ఆధ్వర్యం లో సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ శైలజ మాట్లాడుతూ మహిళా సాధికారత కేంద్రం యొక్క సేవల గురించి మరియు మహిళా సాధికారత గురించి వివరించారు మరియు మహిళలకు వారు ఎదుర్కొనే సమస్యలకు కృంగిపోకుండా మహిళల కోసం పనిచేసే సఖి-181 సెంటర్ యొక్క సేవలను వినియోగించు కోవాలన్నారు.ఫైనాన్స్ లిట్రసి రోహిణి మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత పై, ఆర్థిక ప్రణాళిక మరియు పొదుపు పై అవగాహన ఉండాలని తెలిపారు మరియు వ్యాపారం చెయ్యాలని ఆలోచన కలిగి ఉండి ఆర్థిక స్తోమత లేక వెనుకంజ వేసే మహిళలకు మహిళా సాధికారిక కేంద్రం ద్వారా సహాయం అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా డిసిపియు సోషల్ వర్కర్ రమేష్ మాట్లాడుతూ మండలంలోని బాలలు మరియు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు.గ్రామాలలో బాల్య వివాహాలు జరగకుండా చూడవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. పిల్లలపై ఎలాంటి అఘాయిత్యాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా 18 సంవత్సరాలలోపు పిల్లలకు ఆపద వచ్చిందంటే హెల్ప్ లైన్ 1098 సమాచారం ఇవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ సునీత , డి పి ఎం రాధా, అధ్యక్షులు సుజాత, ఎ పి ఎం తిరుపతి సీసీ లు అరుణ,వినోద,శ్రీనివాస్, రాములు ,సారయ్య ప్రతి గ్రామాల నుంచి వివో ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు

# సమాజంలో అందరూ బాగుండాలని కోరుకున్న వ్యక్తి

**– కామ్రేడ్ చింతం గంగారాం...**
**– ఏఐపీకెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్..**

**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్23..**
సమాజంలో అందరూ బాగుండాలని కోరుకున్న వ్యక్తి గంగారాం అని, కులం లేని సమాజానికై, దోపిడీ లేని సమాజానికై పోరాడిన వ్యక్తి గంగారాం అని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్ పేర్కొన్నారు. సమాజంలో తనే కాకుండా తనతోపాటు అందరూ బాగుండాలని కామ్రేడ్ చింతం గంగారాం ఎప్పుడూ కోరుకునేవాడని ఆయన అన్నారు. బుధవారం బోధన్ నియోజకవర్గం సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో కామ్రేడ్ చింతం గంగారాం సంతాప సభ నిర్వహించారు. ఈ సంతాప సభకు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ గంగారాం తన గ్రామంలోని ప్రజల సమస్యలే కాకుండా చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజల సమస్యలను, రైతుల సమస్యలను, వారి ఇబ్బందులను ఎప్పుడు మా దృష్టికి తెచ్చేవాడని వాటి పరిష్కారం కోసం తాపత్రయపడేవాడని అన్నారు. తక్కువ కులాలను చిన్న



చూపు చూసే దానికి వ్యతిరేకంగా పేద ప్రజలను దోపిడీకి గురి చేసే విధానానికి వ్యతిరేకంగా పోరాడాడని కొనియాడారు. పింఛన్లు,రేషన్ కార్డులు, భూసమస్యల గురించి పార్టీ దృష్టికి తెచ్చేవాడని వాటిలో కొన్ని పరిష్కారం కూడా అయ్యాయని తెలిపారు. సమస్యలలో ధైర్యంగా, మొండిగా, దృఢంగా నిలబడి పోరాడేవాడని గుర్తు చేశారు. ఆయన మరణం వారి కుటుంబ సభ్యులకే కాకుండా సంఘానికి, పేద ప్రజలకు తీరని లోటన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ముందుగా కామ్రేడ్ గంగారం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, ఒక నిమిషం మౌనం పాటించారు. సంతాప సభలో సి.పి.ఐ(ఎం-ఎల్) మాస్ లైన్ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు పడాల శంకర్, ప్రగతిశీల మహిళా సంఘం బోధన్ పట్టణ అధ్యక్షురాలు నాగమణి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.పీ.గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న ప్రభుత్వ అధికారులు

**– కన్నీటితో ఆవేదన చెందుతూ జె సి బి ని అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తున్న బాధితురాలు**
**– బాధితురాలిని అడ్డుకుంటున్న పోలీసులు**
**– అక్రమ కబ్జాలకు పాల్పడ్డ ప్రజాప్రతిలకు ఒక న్యాయం, పేదవాడికి ఒక న్యాయమా అన్న బాధితులు**
**– నిస్సహాయురాలుగా ఆవేదన చెందుతూ నిలిచిపోయిన బాధితురాలు**



**కబురు న్యూస్, దినపత్రిక హైదరాబాద్/సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**
తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్లో అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తున్న రెవెన్యూ అధికారులు,రంగారెడ్డి మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి టి ఎన్ జి ఓ ఎస్ కాలనీలో ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన పలు ఇండ్లను ప్రభుత్వం దృష్టికి రావడంతో సంబంధిత అధికారులు విచారణ చేపట్టి అక్రమ నిర్మాణాలను జెసిబి తో రెవెన్యూ అధికారులు కూల్చి వేస్తుండగా బాధితురాలు కూల్చివేతను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తుండగా పోలీసు అధికారులు బాధితురాలని అడ్డుకోవడం జరిగింది.బాధితురాలు గోడున ఏడుస్తూ మేము కష్టపడి నిర్మాణం చేసుకుంటున్న పేద కుటుంబ ఇండ్లను కూల్చుతూ మా కుటుంబానికి తల దాచుకోవడానికి నీడ లేకుండా దుర్మార్గమైనటువంటి చర్యలు తీసుకుంటున్నారు, ఈ రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులు అక్రమంగా కబ్జాలు చేసి అపార్ట్మెంట్లు కట్టుకుంటుంటే వారికి వత్తాసు పలుకుతూ వారికి మద్దతును కల్పిస్తూ వారిని కాపాడుతున్నారు, పేదవాడినేమో నిట్ట నిలువునా చట్టం పేరుతో చర్యలు తీసుకుంటున్నారు, ఉన్నవాడికి ఒక న్యాయం, లేని వాడికి ఒక న్యాయమా, ఇదేనా ప్రజాస్వామ్యం అంటూ గోడున ఏడుస్తూ నిస్సహాయురాలుగా మిగిలిపోయింది.

# ప్రతి విద్యార్థిని క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలి...

**– హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**కబురు న్యూస్, ప్రతినిధి కమలాపూర్ అక్టోబర్ 23**
హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలల అండర్ -17 బాలికల క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిభాయి పూలేల చిత్రపటాలకి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. క్రీడా పోటీల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ క్రీడాజ్యోతిని వెలిగించి జిల్లాస్థాయి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలకు చెందిన క్రీడాకారిణులు మార్చ్ పాస్ట్ ను నిర్వహించడంతో పాటుగా క్రీడాకారిణులతో క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 18 పాఠశాలలకు చెందిన 600కు పైగా మంది విద్యార్థినులు పాల్గొనడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. కమలాపూర్ పాఠశాలలో మూడు రోజుల పాటు జిల్లా స్థాయి క్రీడా పోటీలు పెద్ద ఎత్తున నిర్వహిస్తుండడం అభినందనీయమని తెలిపారు. వివిధ క్రీడాంశాలలో బాలికలు ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. క్రీడల్లో బాలికలు క్రీడా స్ఫూర్తిని చాటాలని పేర్కొన్నారు. గత నెలలో ఇదే పాఠశాలలో హాస్టల్ నిద్ర చేసినప్పుడు విద్యార్థినులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం తాను గమనించానని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుతెచ్చుకున్న నిఖత్ జరీన్,




దీప్తి జీవంజీలను బాలికలు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ కు చెందిన దీప్తి జీవంజి పారా ఒలింపిక్స్ పోటీలో పతకం సాధించి దేశానికి కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చారని అన్నారు. బాక్సింగ్ లో నిఖత్ జరీన్, అథ్లెటిక్స్లో దీప్తి జీవంజీ లను బాలికలు ఆదర్శంగా తీసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను చాటి దేశానికి కీర్తి ప్రతిష్టలను తీసుకురావాలన్నారు. నిఖత్ జరీన్ కు ప్రభుత్వం డీఎస్పీ ఉద్యోగం కల్పించిందన్నారు. ఎక్కువమంది బాలికలను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా ప్రభుత్వం ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు. స్పోర్ట్స్ కోటాలో విద్యలో అవకాశాలు పొందాలని, అదేవిధంగా ఉద్యోగాలు సాధించాలని అన్నారు. బాలికలు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలు అలవడతాయని, క్రమశిక్షణ కలిగి ఉంటారన్నారు. క్రీడల్లో సాధించిన ప్రతిభ జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో విద్యార్థినులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలోనూ అత్యుత్తమంగా రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. క్రీడా పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారిణులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని అన్నారు. క్రీడల్లో ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వరంగల్ పాఠశాలకు చెందిన విద్యార్థినులు యోగాసనాలను అద్భుతంగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు. వర్ధన్నపేట, తిమ్మాపూర్, గాంధీనగర్ పాఠశాలల విద్యార్థినులు చేసిన నృత్యాలు అలరించాయి.

# అభివృద్ధి కార్యక్రమాలలో ఎంపీ రాజేందర్ తో కలిసి పాల్గొన్న రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి

**ఉప్పల్ కబురు న్యూస్, ప్రతినిధి):-**
రామంతాపూర్ డివిజన్ ప్రగతి నగర్, గోకుల్ నగర్, బృందావన్ గార్డెన్, ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఓపెన్ జిమ్ ను, అనంతరం శివరేజ్ లైన్,ను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ప్రారంభించారు. ఈ పనులను 92 లక్షలతో



ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు,కలిసి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధికారులు కాలనీవాసులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పది పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టాలి

-విద్యార్థులకు విజయోస్తు
-పది లో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంపరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టాలి
-నాస్ పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయండి
:జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



కబురు న్యూస్, (పాలకుర్తి/జనగాం ప్రతినిధి)
పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేందుకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత ఫలితాలు వచ్చేలా అలాగే జాతీయ సాధన సర్వేలో జిల్లా కి మంచి ర్యాంక్ వచ్చేందుకు జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులకి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఒరియేంటేషన్ ప్రోగ్రాం ను ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. గత విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుల నుండి ఆయా పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించటానికి ఉపాధ్యాయులు ఎలాంటి ప్రణాళికతో ముందుకు వెళ్ళారో ముందుగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఆ తరువాత కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ ఈ విద్య సంవత్సరంకు సంబంధించి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాలోని అన్ని రకాల విద్యాసంస్థల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విజయోస్తు కార్యక్రమంను రూపకల్పన చేశామని, దీని ద్వారా ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఉపాధ్యాయు లు ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.ఆ దిశగా హెచ్ఎంలు, ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.వచ్చే నెల మొదటి తారీఖు నుండి పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు జరగాలన్నారు.

డిసెంబర్ నెల చివరి వరకు పదవ తరగతి సిలబస్ అయిపోవాలన్నారు.అభ్యాస దీపిక పుస్తకంలో ఉన్న ప్రశ్నల పైన ప్రతీ శనివారం స్లిప్ టెస్ట్ లు అలాగే గత 5 సంవత్సరాల పరీక్ష పేపర్ ల మీద విద్యార్థులకు ఫిబ్రవరి వరకు టెస్ట్ లు పెట్టాలన్నారు.

డిసెంబర్ 10 నుండి మోటివేషన్ తరగతులు నిర్వహించాలన్నారు.అనారోగ్య సమస్యల వల్ల గైర్హాజరు అయ్యే విద్యార్థుల పేరెంట్స్ తో ప్రత్యేకంగా మాట్లాడుతూ మానటరింగ్ చేయాలన్నారు. వెనుకబడిన విద్యార్థులను ఆ స్కూల్ లో ఉన్న టీచర్లకు ఇద్దరు, ముగ్గురు విద్యార్థుల చొప్పున అప్పజెప్పి... ఆయా విద్యార్థులు స్కూల్ వస్తున్నారా.. లేదా... వారు ఏ సబ్జెక్ట్ లోవీక్ఉన్నారు...తదితర అంశాల మీద టీచర్ లు అవగాహన తెచ్చుకొని..పరీక్షల సమయం వరకు ఆయా విద్యార్థులు ఇంప్రూవ్ అయ్యేలా చూడాలన్నారు.

పరీక్షల్లో అన్ని సమాధానాలు కరెక్ట్ గా రాసినప్పటికి హ్యాండ్ రైటింగ్ సరిగ్గా లేక మార్కులు తగ్గుతున్నాయని.. అలాంటి విద్యార్థుల హ్యాండ్ రైటింగ్ ఇంప్రూవ్ అయ్యేలా టీచర్ లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.చదువుతో పాటు ప్రతీ విద్యార్థికి మంచి పౌష్టికహారం అందేలా ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉండాలన్నారు.నాస్ పరీక్ష గురించి మాట్లాడుతూ (NAS) జాతీయ సాధనా సర్వే డిసెంబర్ 4న దేశవ్యాప్తంగా 3, 6, 9 తరగతుల విద్యార్థులకు ఏకకాలంలో జరిగే పరీక్షలో విద్యార్థులు మంచి ప్రతిభ చూపించేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.నెల రోజుల పాటు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులను బాగా ప్రిపేర్ చేయాలన్నారు.

భోధనతో పాటు విద్యార్థుల అటెండెన్స్ మీద దృష్టి పెట్టి 3, 6, 9 తరగతి విద్యార్థులందరు పరీక్ష రాసే విధంగా రెగ్యులర్ గా స్కూల్ కి వచ్చేలా మానటరింగ్ చేయాలన్నారు.ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు మాథ్స్ లో పేర్కొన్న సామర్థ్యాలకు అనుగుణంగా విద్యార్థులను సన్నద్ధం చేయలన్నారు. జిల్లా స్థాయిలో తయారుచేసిన అభ్యసన సామాగ్రిని తరగతి గదిలో అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుని పైన ఉందన్నారు.ఇప్పటివరకు జిల్లాస్థాయిలో 3 ప్రాక్టీస్ ఎగ్జామ్స్ నిర్వహించడం జరిగిందని... నవంబర్ 8, నవంబర్ 21 తేదీలలో మరో రెండు పరీక్షలు నిర్వహిస్తామని...ఈ పరీక్షల్లో 80% పైగా విద్యార్థులు ఆ తరగతికి సంబంధించిన సామర్థ్యాలు సాధించే విధంగా తరగతి గది బోధన చేయాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు జరిగిన మాక్ టెస్ట్ ల్లో విద్యార్థుల పురోగతి బాగుందన్నారు. ఇదే స్పూర్తితో డిసెంబర్ లో జరిగే ఫైనల్ పరీక్ష బాగా రాసేలాచూడాల న్నారు.నవంబర్ నెలలో నిర్వహించే కాంప్లెక్స్ మీటింగ్ లలో పాఠశాల వారీగా విద్యార్థుల ప్రగతి ఏ రకంగా ఉందో సమీక్ష చేసి... ఎక్కడెక్కడ విద్యార్థులు వెనుకబడి ఉన్నారో వాటి మీద ప్రత్యేక బోధన చేసి ఆ సామర్థ్యం సాధించే విధంగా ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు.జాతీయ సాధన సర్వేలో అందరు విద్యార్థులు పాల్గొనేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుని పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో కె.రాము, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్ కె. రవికుమార్, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం సెక్రటరీ జి.చంద్ర భాను, ప్లానింగ్ కోఆర్డినేటర్ టి.రాజు, క్వాలిటీ కోఆర్డినేటర్ బి.శ్రీనివాస్, బాలికా విద్య కోఆర్డి నేటర్- గౌసియా, డీసిఇబీ అసిస్టెంట్ సెక్రటరీఎం. రామరాజు, అన్ని మండలాల ఎం ఇఓలు, ప్రభుత్వ, ప్రయివేట్ విద్య సంస్థల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీసీఐ కొనుగోలను ప్రారంభించిన జె. డి. యం శ్రీనివాస్ డి. డి. యం శ్రీమతి వి.



కబురు న్యూస్, (ప్రతినిధి జమ్మికుంట)
కరీంనగర్ జిల్లా
జమ్మికుంట కాటన్ మార్కెట్ యార్డు లో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని జె. డి. యం శ్రీనివాస్ ,డి. డి. యం వి. పద్మావతి జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్ ఆర్. డి. వో రమేష్ బాబు , సీసీఐ సెంటర్ ఇంచార్జి చంద్రశేఖర్ మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశంలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీఐ కి అమ్ముకునే రైతులు పండించిన పత్తిని ఇంటి వద్దనే ఎండబెట్టి, శుభ్రపరిచి నీళ్లు చల్లకుండా తేమ శాతం 8% నుండి 12% వరకు ఉండాలని చూసుకోవాలని తెలిపారు సీసీఐ కి అమ్ముకునే రైతులు మీ వెంట . ఆధార్ కార్డు , పట్టాదార్ పాస్ బుక్ ,ఆధార్ తో అనుసంధానం చేసుకున్న బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ తో అనుసంధానం చేసుకున్న మీ యొక్క ఫోన్ కి వో. టి. పి. వచ్చే సెల్ తప్పకుండ తీసుకొని రావాలని కోరారు. సీసీఐ కి మద్దతు ధర 7,521/- నుండి 7,221.16 సీసీఐ వారు తేమ 12% శాతం దాటితే కొనుగోలు చేయాలని కావున రైతు సోదరులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని చెప్పారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా మార్కెట్ సిబ్బంది మరియు అర్తి మరియు ఖరీదు వ్యాపారస్తులు రైతులు, హమాలీ దాదువై కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపడితే ఉపేక్షించేదిలేదు...



జమ్మికుంట :అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపడితే ఉపేక్షించేది లేదని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా ఏర్పాటు చేసుకున్న బోర్లను బుధవారం మున్సిపల్ మున్సిపల్ టిపివో శ్రీధర్, ఏఈ నరేష్, టిపిఎస్ ప్రదీప్, మున్సిపల్ సానిటరీ ఇనస్పెక్టర్ సదానందంలు తొలగించి సీల్ వేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు, బోర్లను ఎవరు ఇష్టానుసారంగా ఏర్పాటు చేసిన తొలగిస్తామని చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలివాడలో అక్రమంగా బోర్ ను ఏర్పాటు చేసినట్లు సంవత్సరం రాగా దానిని తొలగించి, సీజ్ చేశామన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ ఇక్కడ మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకుడు మేదరమట్ల వెంకటరామ నరసయ్య మృతి

**- నివాళులర్పించిన సిపిఐ సీనియర్ నాయకులు,**
**శాసనమండలి మాజీ సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు**

ఖమ్మం రూరల్ కబురు న్యూస్, ప్రతినిధి
ఖమ్మం రూరల్ మండలంలోని కామంచికల్లు గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు, హనుమంతు కృష్ణయ్య సహచరులు కామ్రేడ్ మేదరమట్ల వెంకట రామ నరసయ్య(84) అనారోగ్యంతో బుధవారం ఇంటి వద్ద మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ సీనియర్ నాయకులు, శాసనమండలి మాజీ సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు భౌతికకాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. మృతుడికి కుమారుడు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర



కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్ , పాలేరు నియోజకవర్గ నాయకులు లింగా వెంకటనారాయణ , నాయకులు భోజన్ల సూర్యం, పిట్ల కృష్ణమూర్తి, మహిళా సంఘం నాయకురాలు పోటు కళావతి తదితరులు పాల్గొన్నారు..

## విశ్వకర్మ కాసోజు బ్రహ్మాచారినీ సన్మానించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

కబురు న్యూస్, (పాలకుర్తి ప్రతినిధి):



ఇటీవల జరిగిన ఉమ్మడి వరంగల్, నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న ఘన విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవ సభలో భాగంగా వారి గెలుపు కోసం శ్రమించిన తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గంలో ఎన్నికల ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించిన బ్రహ్మాచారినీ ఎమ్మెల్సీగా గెలుపొందిన తీన్మార్ మల్లన్న తన చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది.ఈ సంధర్భంగా బ్రహ్మాచారిమాట్లాడుతూ..ఎన్నికలల్లో సహకరించిన టీం సభ్యులు తొర్రూరు మండల అధ్యక్షులు మద్దెల సురేష్, పెద్ద వంగార మండల అధ్యక్షులు గరిగంటి నవీన్, క్యూ న్యూస్ రిపోర్టర్ వేర్పుల మహేష్ , రాయపర్తి ,గణేష్, వారు ప్రజా సమస్యను తన సమస్య గా భావించి ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహాకారాలు అందిస్తున్న టీం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మలేషియాకు మంత్రి తుమ్మల

– ' 3 రోజుల పర్యటనాలో భాగంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు.

ఖమ్మంకబురు న్యూస్, ప్రతినిధి:-
' ఆయిల్ పామ్ సాగు విధానంపై మరింత అధ్యయనం కోరుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మలేషియా పర్య టనకు వెళ్లారు. ఆయిల్పామ్ సాగు వి ధానం, నూనె గింజల ఉత్పత్తి... తదితర అంశాలపై అధ్యయనం చేయటానికి మంగళవారం రాత్రి మలేషియా బయలు దేరివెళ్లారు. మూడు రోజుల పాటు అక్కడ పర్యటించనున్నారు. ఉద్యాన శాఖ ద్వారా రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆయిల్పామ్ ప్రాజె క్టును మరింత విజయవంతం చేయటానికిగాను తీసుకోవాల్సిన చర్య లపై ఆయన అధ్యయనం చేయనున్నారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఉద్యానశాఖ కమిషనర్ యాస్మిన్ భాషా, అధికా రులు సరోజిని, ఓఎస్డీ శ్రీధర్లు మంత్రితో పాటు వెళ్లారు.

## నూతన ఎస్సైగా దూలం పవన్ బాధ్యతలు

కబురు న్యూస్,(పాలకుర్తి ప్రతినిధి):




జనగామ జిల్లా పాలకుర్తి పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా దూలం పవన్ కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు సాయి ప్రసన్నకుమార్ బదిలీపై వెళ్లగా 2014 బ్యాచ్కు చెందిన పవన్ కుమార్కు ఖమ్మం జిల్లా కల్లూరు పోలీస్ స్టేషన్లో మొదటి పోస్టింగ్ ఇచ్చారు తర్వాత సత్తుపల్లి,ఇనుకూరు, కనిజర్ల పోలీస్ స్టేషన్లలో ఎస్సైగా విధులు నిర్వహించిన పవన్ కుమార్ తర్వాత వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు అటాచ్ అయ్యారు.

# దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

### - సమానత్వానికి మనుధర్మం.

### ఐద్వా రాష్ట్ర 4వ మహాసభలో జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే.




**కబురు న్యూస్, దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి.**
మహిళలుఅభ్యుదయభావాల దిశగా నడవాలి ఐద్వా రాష్ట్ర 4వ మహాసభలో జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే కేంద్ర ప్రభుత్వ ప్రయివేటీకరణ విధానాలతో మహిళలకు ముప్పు పొంచి ఉందని ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే హెచ్చరించారు. దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆర్థిక భారాలు ఎందుకు పెరుగుతున్నాయో ఆలోచించాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో మంగళవారం ప్రారంభమైన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలకు హాజరైన ధావలే ప్రసంగించారు. ప్రభుత్వాలు ఏ రకమైన విధానాలు తీసుకుంటు న్నాయి? నిరుద్యోగులు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు ఏంటి? ప్రభుత్వాలు ప్రజలపై ఎలాంటి భారాలు మోపుతున్నాయి? ప్రజా బాహుళ్యంలో ఉన్న సంఘంగా మహిళల ముందున్న సవాళ్లు ఏంటి? పరిశీలించాలని సూచించారు. దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సమానత్వానికి విఘాతం, ధరల పెరుగుదల, నిత్య సమస్యలన్నింటికీ మూల కారణాలు ఏంటో తెలుసుకోవాలన్నారు. సింగరేణి ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సీఐటీయూ పనిచేస్తున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రయివేటీకరణ విధానాలతో మహిళలకు ముప్పు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాజ్యాంగం స్త్రీ, పురుష సమానత్వాన్ని సూచిస్తుంటే.. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల మనుధర్మం దీనికి భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాంకు ఉద్యోగాల నియామక సమయంలో గర్భిణులను పరిగణనలోకి తీసుకోవద్దని కేంద్ర ప్రభుత్వ రంగ బ్యాంకులు జారీ చేసిన సర్క్యులర్‌కు వ్యతిరేకంగా ఐద్వా పోరాటం చేసిందని గుర్తు చేశారు. ఫలితంగా ఆ ఉత్తర్వులు రద్దయ్యాయని అన్నారు. మొదటి కాన్పుకే ప్రసూతి సెలవులు ఇస్తామనడాన్ని సైతం ఐద్వా వ్యతిరేకించి.. సత్ఫలితాలను సాధించిందని తెలిపారు. తెలంగాణలో కులదురహంకార హత్యలు పెరుగుతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల్లో మూఢనమ్మకాలు పెరుగుతున్నాయని, మోడీ ప్రధాని అయ్యాక స్త్రీలు తిరోగమన దిశలో పయనిస్తున్నారని చెప్పారు. దళిత, గిరిజన మహిళలపై దాడులు పెరిగాయని అన్నారు. మహిళల ముందు అనేక సవాళ్లు ఉన్నాయని తెలిపారు. పితృస్వామిక విధానాలకు వ్యతిరేకంగా మహిళలను అభ్యుదయం వైపు మళ్లించాలని సూచించారు. అభ్యుదయ భావాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు చేరువయ్యేలా ఐద్వా విధానాలు ఉండాలని సూచించారు.రణ నినాదమై ఐద్వా ముందుకు కదలాలి :మాజీ ఎంపీ మిడియం బాబూరావు రణ నినాదమై ఐద్వా ముందుకు కదలాలని మాజీ ఎంపీ మిడియం బాబూరావు పిలుపునిచ్చారు. ఆహ్వాన సంఘం తరపున మహాసభల్లో ఆయన స్వాగతోపన్యాసం చేశారు. ఐద్వా పోరాట ఫలితంగా సింగరేణిలో మహిళలకు స్థానం లభించిందని తెలిపారు. గని ప్రాంతం నుంచే కొండపల్లి దుర్గాదేవి వంటివారు తమ కార్యకలాపాలు కొనసాగించారని చెప్పారు. అశ్వారావుపేట ప్రాంతంలో తయారయ్యే న్యూస్ ప్రింట్ కాగితం తయారీకి కావాల్సిన చిత్తు కాగితాల సేకరణలో 90శాతం మహిళలే ఉన్నారని అన్నారు. సమాన పనికి సమాన వేతన చట్టం అమలు కావడం లేదన్నారు. ఉద్యమ గడ్డను విచ్ఛిన్నం చేసేందుకు పాలకవర్గాలు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఏడు మండలాలను వేరు చేశాయని తెలిపారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఇప్పటికీ మహిళలపై వ్యతిరేక వైఖరితోనే వ్యవహరిస్తున్నాయని చెప్పారు. అల్ట్రాసోనోగ్రఫీ సాంకేతికతతో ఆడపిల్లని తెలిస్తే గర్భవిచ్ఛ్యుతికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్యకు ఇచ్చే ప్రాధాన్యత భద్రాద్రి రామునికి లేదన్నారు. కారణం ఇక్కడి రాముడు అణగారిన వర్గాల దేవుడు కావడమేనని చెప్పారు.మహిళల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివక్ష : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి విమర్శించారు. స్త్రీని రెండో తరగతిగా చూస్తూ సమాన అవకాశాలు కల్పించడం లేదన్నారు. ఆశాలు, అంగన్వాడీలు, మధ్యాహ్న భోజన వర్కర్లకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రూ.26 వేల కనీస వేతనం కూడా అమలు చేయడం లేదన్నారు. ప్రయివేటు సంస్థల్లో పని చేస్తున్న వారికి మెటర్నిటీ లీవ్స్ అమలయ్యేలా ప్రభుత్వ చర్యలు ఉండాలని కోరారు. దేశంలో 15 కోట్ల ఉపాధి హామీ జాబ్ కార్డులు ఉంటే మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిని 8000 కోట్లకు తగ్గించిందని తెలిపారు. తొలగించిన వారిలో అత్యధికులు మహిళలే ఉన్నారని చెప్పారు. గత పదేండ్లలో స్త్రీ, పురుషుల మధ్య ఆర్థిక అసమానతలు ఎక్కువయ్యాయని చెప్పారు. మహిళలపై హింస నానాటికి పెరుగుతోందన్నారు. రోజుకు 88 లైంగికదాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన ఆహారం లేక 50 శాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని తెలిపారు. దేశంలో 76శాతంగా ఉన్న వ్యవసాయ కూలీల్లో అత్యధికులు మహిళలేనని తెలిపారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు భద్రత కల్పించాలన్నారు. పోర్న్ వీడియోలు, డ్రగ్స్, మద్యాన్ని నియంత్రించాలని డిమాండ్ చేశారు.మహాసభల ప్రారంభానికి ముందు ఐద్వా సీనియర్ నాయకురాలు బత్తుల హైమావతి జెండా ఆవిష్కరించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగలక్ష్మి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. మల్లు స్వరాజ్యం, కొండపల్లి దుర్గాదేవి, లక్ష్మీ దేవమ్మ, కుంజా కృష్ణకుమారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఐద్వా జాతీయ అధ్యక్షులు, కోశాధికారి ఎస్ పుణ్యవతి, ఉపాధ్యక్షురాలు సుధా సుందర్ రామన్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుగ్గవీటి సరళ, టి. జ్యోతి, కేఎన్ ఆశాలత, రాష్ట్ర సహాయ కార్యదర్శి మందలపు జ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు డి. సీతాలక్ష్మి, ఆఫీస్ బేరర్స్ మాచర్ల భారతి, అనురాధ, మహేశ్వరి, గీత, రత్నమాల, లక్ష్మమ్మ, శశికళ, వినోద, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వీణవంక ట్రాన్స్కో ఏఈ గా రజిత బాధ్యతల స్వీకరణ...

**– పూల గుచ్చాలతో ఘన స్వాగతం పలికిన విద్యుత్ సిబ్బంది..**



**కబురు న్యూస్, ప్రతినిధి, వీణవంక, సెప్టెంబర్ 23.**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖలో చేపట్టిన బదిలీలో భాగంగా, విద్యుత్ అధికారులు వీణవంక మండలంలో వీణవంక, చల్లూరు సెక్షన్ పరిధిలో పలువురు అధికారులు బదిలీ కాగా, వీణవంక నూతన ఏఈ గా రజిత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అలాగే సబ్ ఇంజనీర్ గా రమ్యశ్రీ బాధ్యతలు స్వీకరించగా, పలువురు విద్యుత్ అధికారులు సాదరంగా స్వాగతం పలుకుతూ, పూలగుచ్చలను అందజేస్తూ, శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. నూతనంగా విచ్చేసిన వీణవంక లైన్స్పెక్టర్ కుమారస్వామి,రెడ్డిపల్లి ఏఎల్ఎం రాజేష్, వీణవంక ఏఎల్ఎం రాధాకృష్ణ, నర్సింగాపూర్ ఏఎల్ఎం భాస్కర్ లకు విద్యుత్ అధికారులు స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డిపల్లి లైన్ ఇన్స్పెక్టర్ ఆనందం,లైన్మెన్లు రహీం, పాషా, శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది సమ్మిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ధర్మ యుద్ధ సన్నాహక సదస్సుకు భారీగా తరలి రావాలి...



### – ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ....

**కబురు న్యూస్, శంకరపట్నం అక్టోబర్ 23**
ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్మ యుద్ధ సన్నాహక సదస్సుకు మాదిగ కుల బాంధవులు భారీగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనిల్ మాట్లాడారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎస్సీ రిజర్వేషన్లలో ,ఏబిసిడి వర్గీకరణ ఆయా రాష్ట్రాలే ఏబిసిడి వర్గీకరణ చేపట్టవచ్చునని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చిందని, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రకటన చేసి, నేటికీ కార్యాచరణలు చేపట్టడం లేదని, ఏబిసిడి వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరుగుతుందని, వెంటనే ఏబిసిడి వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 27న మాదిగల ధర్మయుద్ధ సన్నాహక సదస్సు జగిత్యాల పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సుకు కుల బాంధవులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆడేపు నరసయ్య మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కనకం అంజయ్య, నియోజకవర్గ ఇన్చార్జ్ తుంగ ఆంజనేయులు, మండల అధికార ప్రతినిధి కోడూరు మహేష్, ఎం ఎస్ పి మండల అధక్షుడు కలికోట సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల బకాయిలు చెల్లించాలి....

- గత ప్రభుత్వంలో దిగుమతి చేసుకోక... మిల్లర్లకు తీవ్ర ఇబ్బందులు...
- ధాన్యము దిగుమతి రావడం లేదు...
- టెస్ట్ మిల్లింగు ప్రకారం బియ్యం దిగుమతి చేస్తాం..
- రైస్ మిల్లర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి...
- రా రైస్ మిల్లర్స్ జిల్లా అధ్యక్షులు సురేష్....



**కబురు న్యూస్, శంకరపట్నం అక్టోబర్ 23**
గత ప్రభుత్వములో రైస్ మిల్లర్లకు రావాల్సిన బకాయిలను, చెల్లించి రైస్ మిల్లర్లకు ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వము పరిష్కరించాలని, రా రైస్ మిల్లర్స్ అసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తణుకు సురేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 2021/2022 సంవత్సరములో నాటి రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు 8 మాసాలు రైస్ మిల్లర్ల నుండి బియ్యం దిగుమతి చేసుకోకపోవడంతో అట్టి వరి ధాన్యం నిలువలు, భారీ వర్షాలు కురవడంతో వర్షాలకు రైస్ మిల్లులలో నిల్వ ఉన్న వరి ధాన్యము, వర్షానికి తడిసి ముద్దయి. రైస్ మిల్లర్లు నష్టపోయారని, ప్రభుత్వము అప్పటినుండి తమ బకాయిలను అలాగే కొనసాగిస్తూ వస్తుందని, నష్టపోయిన రైస్ మిల్లర్లను ప్రభుత్వం ఆదుకుంటామని, గతంలో హామీలు ఇచ్చిన సందర్భం ఉందని సురేష్ గుర్తు చేశారు. గత ప్రభుత్వములో8 మాసాలు రైస్ మిల్లర్ల నుండి బియ్యం దిగుమతి చేసుకోకపోవడంతో చాలా నష్టం ఇబ్బందులు తలెత్తయని, ప్రభుత్వము రైస్ మిల్లర్ల నుండి 1 క్వింటాలు వరి ధాన్యానికి,67 కిలోల బియ్యం దిగుమతి చేయాలని నియమ నిబంధనలు ఉన్నాయని, 1 క్వింటాలు వరి ధాన్యము మిల్లింగ్ చేస్తే అధికారుల టెస్టింగ్ లో కేవలం సన్న రకం వరి ధాన్యం 55 కిలోలు, దొడ్డు రకం వరి ధాన్యం 58 కిలోల బియ్యం దిగుమతి వస్తున్నాయని, అది అధికారులు ,స్పష్టంగా అవగాహన కలిగి ఉన్నారని, దీంతో రైస్ మిల్లర్లకు చాలా నష్టం వాటిల్లుతుందని, దీంతో రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సిన 67 కిలోల బియ్యం చెల్లించలేకపోతున్నామని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, టెస్టింగ్ మిల్లింగ్ ప్రకారము అధికారుల పర్యవేక్షణలో బియ్యం దిగుమతి, చేసుకొని గత ప్రభుత్వంలో బకాయి పడ్డ రైస్ మిల్లర్లకు బిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ ఖర్చులు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గం ,ప్రత్యేక చర్యలు తీసుకొని బకాయి పడ్డ మొత్తాన్ని చెల్లించి రైస్ మిల్ యజమానులను ఆదుకోవాలని సురేష్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ జనార్ధన్, రా మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ ను కలిసిన హుజురాబాద్ ప్రెస్ క్లబ్ నాయకులు

### -దీపావళి తర్వాత ముఖ్యమంత్రితో సమావేశం.
### -నివేషణ స్థలాల సమస్య పరిష్కరిస్తానని హామీ



**కబురు న్యూస్, హుజురాబాద్/ ప్రతినిధి.**
హుజురాబాద్ కెసి క్యాంపులో గత ప్రభుత్వం ఇచ్చినటువంటి జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యను ముఖ్యమంత్రితో చర్చించి సమస్యను పరిష్కరిస్తానని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్ నాయకుల ఆధ్వర్యంలో హైదరాబాదులో ప్రెస్ అకాడమీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం ఆయన నివేశన స్థలాలపై స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కో- కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరి సాయికృష్ణలు మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని గత ప్రభుత్వాన్ని ఒప్పించి పట్టాలు పొంది ఇళ్ల నిర్మాణం కూడా పూర్తి చేశామన్నారు. కేసీ క్యాంపులో జర్నలిస్టులకు కేటాయించిన స్థలానికి ఈఎన్ సి ఇప్పించాల్సిందిగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి విజ్ఞప్తి చేశామన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన దీపావళి అనంతరం ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. అనంతరం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యుడు పోతరాజు సంపత్ ఉన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10,000 రూపాయలు, 25 కిలో బియ్యం అందజేత..

**– మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి,గోనెల సమ్మన్న..**



**కబురు న్యూస్, ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 23.**
వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూలం శంకరయ్య (60 ) ఇటీవలే మరణించగా, అదే రోజున అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ఆధ్వర్యంలో గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి 10000/- రూపాయలు అంత్యక్రియల ఖర్చుల కొరకు మృతుడి కుటుంబానికి అందజేశారు . గ్రామస్తుల కొందరు చందాలు వసూలు చేసి ఆ కుటుంబానికి అందజేశారు.బుధవారం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం అందజేశారు . ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి ,వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా,అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక, అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు కొలిపాక రామస్వామి, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు దూలం సమ్మయ్య గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మల సమ్మయ్య, సభ్యులు గంధం ప్రశాంత్, షాబొద్దీన్ ,గోనెల బిట్టు, మాజీ వార్డు మెంబర్ రాయనవేని స్వరూప- చంద్రయ్య, దూలం కిరణ్ లు పాల్గొన్నారు.

# జమ్మికుంట మార్కెట్లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం...

- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు...
- తేమశాతం తక్కువగా ఉండే విధంగా రైతులు తమ పత్తిని ఆరబోయాలి...
- ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి రైతు లాభపడే విధంగా సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు ...
- ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు వి శ్రీనివాస్...





**కబురు న్యూస్, ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 23**

రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డులలో పత్తిని అమ్ముకొని తగిన లాభాలు పొందాలని రైతులు గ్రామాలలోని దళారులను నమ్మి మోసపోవద్దని వరంగల్ ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు వి శ్రీనివాస్ అన్నారు .దక్షిణ భారతదేశంలోని రెండవ అతిపెద్ద కాటన్ మార్కెట్ గా పేరుందిన జమ్మికుంట కాటన్ మార్కెట్ లో బుధవారం నూతన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు .అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు నిత్యం వందలాది గ్రామాల నుండి రైతులు తమ యొక్క పత్తి ఉత్పత్తులను విక్రయించడానికి వస్తున్నారని రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం జమ్మికుంట మార్కెట్ యార్డులో నూతన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకొని అధిక లాభాలు పొందాలని రైతులకు సూచించారు . అకాల వర్షాల వల్ల ,శీతాకాలంలో వచ్చే మంచు ద్వారా పత్తిలో తేమశాతం అధికంగా ఉంటుంది కాబట్టి రైతులు మార్కెట్ యార్డ్ కు పత్తిని తీసుకువచ్చే ముందు తగు జాగ్రత్తలు పాటించి పత్తిలో తేమశాతం తక్కువగా ఉండే విధంగా చూసుకొని మంచి మద్దతు ధర పొందాలని రైతన్నలకు ఆయన తెలిపారు . సీసీఐ కొనుగోలు చేసిన పత్తిని జమ్మికుంట లోని వైభవ్ కాటన్ కార్పొరేషన్ ,వజ్రకల్ప కాటన్ ,లక్ష్మీ కాటన్ ,నరసింహ కాటన్ ,సీతారామ కాటన్ ,సరితా కాటన్ ,రాజశ్రీ కాటన్ మిల్లులను కేటాయించినట్టు ఆయన అన్నారు .సీసీఐ కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకి తీసుకొని వచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.7,521/-లు పొందగలని ,. తేమ శాతము 8% నుండి 12% మధ్యలో ఉన్న పత్తిని మాత్రమే సి.సి.ఐ. వారు కొనుగోలు చేసే వీలుందని ,12% మించిన పత్తిని సి.సి.ఐ. వారు కొనుగోలు చేయరు కాబట్టి రైతులు నీళ్ళు చల్లిన రంగు మారిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ఇబ్బందులకు గురికావద్దన్నారు . రైతు గుర్తింపు కొరకు మీరు ఆధార్ కార్డు (జిరాక్స్ కాపి), పట్టాదారు పాసు పుస్తకము కొత్తది (కొత్తది మంజూరి కాని యెడల పాత పుస్తకము) జిరాక్స్ కాపి తీసుకుని రావాలని ,కె.వై.సి. చేయబడినటువంటి బ్యాంకు ఖాతా పుస్తకములోని మొదటి రెండు పేజీలు అనగా మీ పేరు, ఫోటో, ఖాతా నెంబరు, ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ ఇతర వివరములు ఉండే విధముగా జిరాక్స్ కాపీ తప్పకుండా రైతుల వెంట ఉండాలని , పత్తి అమ్ముకునే సమయములో ఆధార్ ప్రమాణికము చేయవలసి ఉన్నందున, బయోమెట్రిక్ వేలిముద్ర ఫోటో తీసుకోవలసి ఉంటుంది. రైతు తప్పనిసరిగా సి.సి.ఐ. కొనుగోలు కేంద్రమునకు రావలసి ఉంటుంది. పత్తి పంట కొనుగోలు ప్రక్రియ ముగిసిన తదుపరి, ఆధార్ అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాకు మాత్రమే సి.సి.ఐ. వారు డబ్బులు జమ చేసే అవకాశం ఉన్నందున ఆధార్ కార్డుతో బ్యాంకు ఖాతా అనుసంధానం కానిచో డబ్బులు జమ చేయబడవు. వాడుకలో ఉన్న బ్యాంకు ఖాతాను సెల్ నెంబరు మీ ఆధార్ అనుసంధానం జరిగినట్లుగా ముందస్తుగానే నిర్ధారణ చేసుకోగలరు. అనుసంధానం లేనిచో ఆధార్ సెంటర్, బ్యాంకునకు వెళ్ళి ఆధార్ నమోదు చేయించుకోవాలి దీని ద్వారా సీసీఐ కొనుగోలు కేంద్రానికి ,రైతుల మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేకుండా క్రయవిక్రయాలు సజావుగా సాగే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు .అంతకుముందు వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన రైతు నల్ల రవీందర్ రెడ్డి కి చెందిన పత్తిని సిసిఐ వారు కొనుగోలు చేసి వైభవ్ కాటన్ కు తరలించారు .ఈ కార్యక్రమంలో డి. డి. యం వి. పద్మావతి ,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్ , ఆర్. డి. వో రమేష్ బాబు,అర్తిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ,సీసీఐ సెంటర్ ఇంచార్జి చంద్రశేఖర్ , మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం , ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా మార్కెట్ సిబ్బంది ఖరీదు వ్యాపారస్తులు రైతులు, హమాలీ దాడువై కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టియు జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులుగా ఎండి రజాక్ పాషా

**కబురు న్యూస్, ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 23**



జమ్మికుంట పరిధిలో గల ధర్మారం పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్ టీ యూ ) జమ్మికుంట మండల శాఖ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

ఈ సమావేశంలో జమ్మికుంట మండలానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది ఎస్టియు జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులుగా ఎండి రజాక్ పాషా ప్రధాన కార్యదర్శిగా మేడుదుల నాగరాజు, ఆర్థిక కార్యదర్శిగా కుర్ర సమ్మయ్య ,అసోసియేట్ అధ్యక్షులుగా దేవునూరి రఘు, కార్యదర్శులుగా కే మహేందర్ వి ఐ ఎం శ్రీనివాస్ బి రాజు జిల్లా కౌన్సిలర్ గా పి .పురుషోత్తమూర్తి ఎస్ రాజమౌళి ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికల పరిశీలకులుగా కోట శ్యాం కుమార్ వ్యవహరించినారు వీరి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన జిల్లా అధ్యక్షులు పిఆర్ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కట్ట రవీంద్ర చారి కి నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపినారు.

# మృతుడి కుటుంబానికి 5000 సహాయం అందించిన పిఎంకె ఫౌండేషన్



**కబురు న్యూస్, ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 23**

అనారోగ్యంతో చనిపోయిన ఉప్తల రవి కుటుంబానికి దహన సంస్కారాలకు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పీఎంకే ఫౌండేషన్ అందించారు జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన ఉప్తల రవి 35 సంవత్సరాలు వ్యక్తి బుధవారం రోజున అనారోగ్యంతో చనిపోయారు విషయం తెలుసుకున్న పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ మృతుడు రవి కుటుంబానికి దహన సంస్కారాలకు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా అందించారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్ గిరవేణ రాజయ్య యాదవ్ కడవెరుగు సంపత్ తాటిగంటి వీరస్వామి తాటిగంటి ఐలయ్య గిరవేన గణేష్ గండి రంజిత్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# అధునాతన పద్ధతుల్లో... పత్తి సాగుతో లాభాలు అధికం..

– కెవికె సేద్య విభాగ శాస్త్రవేత్త.. జి విజయ్..




**కబురు న్యూస్, ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 23.**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట వారి ఆధ్వర్యంలో జాతీయ ప్రతి పరిశోధన సంస్థ వారి సహకారంతో ఆర్థిక సాంద్రత పద్ధతి సాగు విధానం, మధ్యస్థ సాంద్రత పత్తి పద్ధతి సాగు విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, కృషి విజ్ఞాన కేంద్రం సేద్య విభాగ శాస్త్రవేత్త జి. విజయ్ మాట్లాడుతూ.. ఈ పద్ధతులలో సాగు చేసినప్పుడు మొదటగా అధిక సాంద్రత పత్తి సాగు విధానంలో మొక్కల మధ్య దూరం 15 సెంటీమీటర్లు, వరుసల మధ్య దూరం 90 సెంటీమీటర్లు ఉండేటట్లు ఎకరానికి దాదాపుగా ఐదు నుంచి 6 ప్యాకెట్లు పత్తి విత్తనాలు విత్తుకోవాలని రైతులకు సూచించారు. అదేవిధంగా మధ్యస్థ పత్తి సాగు విధానంలో ఎకరానికి నాలుగు ప్యాకెట్లు,పత్తి విత్తనాలు,మొక్కల మధ్య వన్ ఫీట్ వరుసలమధ్య మూడు ఫీట్లు ఉండేటట్లు మధ్యస్థ నేలలో విత్తు కోవాలి.ఈ పద్ధతిలో పత్తి సాగు చేసినప్పుడు 40,60,90 రోజుల వ్యవధిలో మూడుసార్లు పెరుగుదల నియంత్ర కారిని ఎకరానికి 250 మీటర్ల చొప్పున పిచికారి చేసుకోవాలి.ఈ కార్యక్రమంలో కెవికె సేద్య విభాగ శాస్త్రవేత్త జి. విజయ్ , మండల వ్యవసాయ అధికారి సిహెచ్ గణేష్,యంగ్ ప్రొఫెషనల్ ఆర్. రాజేష్,వి. విష్ణు, వి.ప్రవీణ్,రమేష్,సౌజన్య,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు



–జిల్లా ఉద్యాన మరియు పట్టు శాఖ అధికారి పి కమలాకర్ రెడ్డి.

**కబురు న్యూస్, హుజురాబాద్/ ప్రతినిధి**

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన మరియు పట్టు శాఖ అధికారి పి కమలాకర్ రెడ్డి రైతులకు సూచించారు. కరీంనగర్ జిల్లాహుజురాబాద్ మండల కేంద్రంలో రైతు వేదికలో బుధవారంఆయిల్ పామ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆయిల్ పామ్ రైతులకు భావితరాల పంటగా పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేయదలుచుకున్నా రైతులకి గవర్నమెంట్ అందించే సబ్సిడీల వివరాలు క్లుప్తంగా వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవాలనుకున్న రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంటు మరియు పట్టాధారు పాసుబుక్కు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా రైతులను కోరారు. వరి సాగు చేసే రైతులు ఆయిల్ ఫామ్ వైపు వెళ్లాలని దీన్ని సాగు చేయడం వలన అధిక ఆదాయం పొందవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ భరత్,కంపెనీ నర్సరీ మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ వేణు రైతులు పాల్గొన్నారు.

# "డిమాండ్స్ డే" విజయవంతం

**కబురు న్యూస్, హుజురాబాద్/ ప్రతినిధి**



జాయింట్ కౌన్సిల్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ కేంద్ర సంఘాల పిలుపుమేరకు అక్టోబర్ 23, 24, 25 తేదీల్లో మూడు రోజులపాటు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని తపాలా కార్యాలయాల ముందు డిమాండ్స్ డే ను నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు యు మహేందర్ తెలిపారు ఈ సందర్భంగా ప్రధాన తపాల కార్యాలయం ఎదుట పోస్టల్ ఉద్యోగులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి డిమాండ్స్ డే సందర్భంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన ఉద్యోగులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి యూనిఫైడ్ / నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, వెంటనే ఎనిమిదవ వేతన కమిటీని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏర్పాటు చేయాలని, 2023 పోస్ట్ ఆఫీస్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని మరియు ఎన్ ఎఫ్ పి ఈ/ ఏ ఎల్ పి ఈ యు గ్రూప్ -సి సంఘాలకు రాంచీ హైకోర్టు ద్వారా తేదీ 12-04-2024 రోజున ఇచ్చిన కోర్టు తీర్పు ను అమలు పరిచి, సంఘాలకు పూర్వ పద్ధతిలో గుర్తింపును కొనసాగించాలని డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో గ్రూప్ సి నాయకులు పి అమర్నాథరెడ్డి, సిహెచ్ ప్రవీణ్, ఏ సందీప్, ఎస్ వేణుగోపాల్, ఎం శ్రీనివాస్,గ్రూప్ డి & పోస్టుమాన్ డివిజన్ కార్యదర్శి బానోతు తిరుపతి నాయక్, ఏ సత్యం, ఎస్ హరీష్, జిడిఎస్ నాయకులు ఈ బి సతీష్, ఏం స్వామి, రాజేష్, శివాజీ, ఆపూర్వ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం:- హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ కబురు న్యూస్, (ప్రతినిధి):-**

పాత రామంతాపూర్ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం బుధవారం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ గా నామ్ రాజిరెడ్డి,సభ్యులుగా మేడిపల్లి విశాల్ రెడ్డి,లింగం,సతీష్ గౌడ్,మెంగా శోభ,బోడు బాలయ్య,ముత్యాల జంగయ్య ,ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి తౌఫిక్,రఫీక్,సుర్వి మురళి గౌడ్,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,శ్రీనివాస్ యాదవ్ షాగా శ్రీధర్,సందీప్,భాస్కర్,ముత్యాల బాబు,జంగయ్య,అరుణ్ సాయి,శంకర్,విజయ్ పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడా నైపుణ్యం పెంపొందించుకోవాలి...

- క్రీడలతో శారీరక దృఢత్వం పెంపొందుతుంది...
- ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ....



**కబురు న్యూస్, శంకర పట్నం అక్టోబర్ 23**

ప్రతి విద్యార్థి, విద్యతోపాటు క్రీడల పట్ల, ఆసక్తి పొంది క్రీడ నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే శారీరక దృఢత్వం పెరుగుతుందని, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో బుధవారం జిల్లా స్థాయి క్రీడ లను ఎమ్మెల్యే సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు, క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకొని క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచి, గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం, ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు, క్రీడాకారులకు అండగా ప్రత్యేక నిధులు కేటాయించి, క్రీడాకారులను ప్రోత్సహించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ,మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సింగమ్ అగైన్‌లో
# చుల్‌బుల్‌పాండే

కబురు సినిమా అక్టోబర్ 23..
బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న



యాక్షన్ డ్రామా చిత్రం 'సింగమ్ అగైన్'. కాప్ యూనివర్స్ నేపథ్యంలో దర్శకుడు రోహిత్ శెట్టి తెరకెక్కిస్తున్నారు. 'సింగమ్' ఫ్రాంచైజీలో భాగంగా రూపొందుతున్న చిత్రమిది. ఇందులో రణ్‌వీర్ సింగ్, టైగర్ ష్రాఫ్, అక్షయ్ కుమార్, కరీనా కపూర్, దీపికా పదుకొణె తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమాలో బాలీవుడ్ కథానాయకుడు సల్మాన్ ఖాన్ అతిథి పాత్రలో మెరవనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. పోలీసు అధికారి చుల్‌బుల్ పాండేగా సినీ ప్రియుల్ని సల్మాన్ విశేషంగా ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. 'సింగమ్ అగైన్'లో సల్మాన్ మళ్లీ చుల్‌బుల్‌పాండే పాత్రలో కనిపించి ప్రేక్షకులను అలరించనున్నారు. మంగళవారం ముంబయిలో అజయ్ దేవగణ్‌తో కలిసి సల్మాన్ షూటింగ్‌లో పాల్గొన్నట్లు సామాజిక మాధ్యమాల వేదికగా చిత్ర వర్గాలు తెలిపాయి. ఇటీవలే విడుదలైన ట్రైలర్‌తో సినీ ప్రియులను ఆకట్టుకున్న ఈ చిత్రం వచ్చే నెల 1న విడుదల కానుంది.

# ప్రభాస్ బర్త్‌డే స్పెషల్ వచ్చేసింది..
## 'రాజాసాబ్' సర్‌ప్రైజ్ ఇదే

కబురు సినిమా అక్టోబర్ 23..
ప్రభాస్ హీరోగా దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న చిత్రం 'ది రాజాసాబ్' . మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లు. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా టీమ్ సర్‌ప్రైజ్ ఇచ్చింది. స్పెషల్ వీడియోతో మోషన్ పోస్టర్‌ను విడుదల చేసింది. అందులో ప్రభాస్ సింహాసనం మీద ఓ చేతిలో సిగార్‌తో రాజు లుక్‌లో కనిపించి అభిమానుల్లో జోష్ నింపారు. హారర్, కామెడీ నేపథ్యంతో ఈ సినిమా రూపొందుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్టు అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎంతోకాలంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ప్రభాస్ పుట్టినరోజు నుంచి తరచుగా అప్‌డేట్స్ ఉంటాయని ఇటీవల నిర్మాత చెప్పారు. అందరినీ రాజాసాబ్ ప్రపంచంలోకి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇటీవల ప్రభాస్ లుక్‌కు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేయగా అది క్షణాల్లో వైరలైంది. అందులో గళ్ల చొక్కా, కళ్లద్దాలు పెట్టుకుని స్టైల్‌గా నడుస్తూ కనిపించారు ప్రభాస్. ఆ అంచనాలకు తగ్గట్లే తాజాగా విడుదలైన వీడియో ఆకట్టుకుంటోంది. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం ఏచ్చే ఏడాది ఏప్రిల్ 10న విడుదల కానుంది.



## తెలుగు ప్రేక్షకుల ప్రేమ దొరికితే చాలు!

కబురు సినిమా అక్టోబర్ 23..
దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన 'ఉగ్రం' చిత్రంతో కన్నడలో స్టార్ హీరోగా పేరు తెచ్చుకున్నారు శ్రీమురళి. ఇప్పుడాయన 'బఘీర'తో పాన్ ఇండియా స్థాయిలో సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. ప్రశాంత్ నీల్ కథతో రూపొందిన ఈ చిత్రాన్ని డాక్టర్ సూరి తెరకెక్కించారు. ఇది ఈ నెల 31న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకున్నారు శ్రీమురళి. "ప్రశాంత్ నీల్ నాకు 'ఉగ్రం'లాంటి గొప్ప చిత్రమిచ్చారు. దాని తర్వాత నాకు మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత ప్రశాంత్ నాకు ఈ 'బఘీర' కథ ఇచ్చారు". ఈ కథ 'ఉగ్రం'కు పూర్తి భిన్నంగా ఉంటుంది. దీంట్లో నాది లార్జర్ దెన్ లైఫ్ పాత్రలా ఉంటుంది. ప్రతి ఒక్కరిలో ఓ హీరో ఉంటాడు. కానీ, ఆ హీరో ఎప్పుడు బయటకొస్తాడో తెలియదు. ఈ చిత్రం చూసి బయటకొస్తున్నప్పుడు ప్రేక్షకులు కూడా బఘీరాలా ఫీలవుతారని నమ్ముతున్నా. కాకపోతే ఈ చిత్ర విషయంలో నాదొకటే విన్నపం. ఈ సినిమాకి ఎలాంటి అంచనాలు లేకుండా రండి. నన్నొక కొత్త నటుడిగానే చూసి ఆశీర్వదించండి. నాకు తెలుగు ప్రేక్షకుల ప్రేమ దొరికితే చాలు"."మా అత్తగారిది నెల్లూరు. ఇంట్లో నా భార్య, అత్తగారు తెలుగే మాట్లాడతారు. అలా నాకూ తెలుగు వచ్చేసింది. ఇన్నేళ్ల నా సినీ ప్రయాణం పట్ల పూర్తి సంతృప్తిగా ఉన్నాను. ఈ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశా. తప్పుల నుంచి నేర్చుకున్నా. 'ఉగ్రం' తర్వాత నుంచి ఇప్పటి వరకు నా సినిమాలన్నీ విజయవంతమవ్వడం

# రజనీకాంత్ మాట.. నాలో మార్పు తీసుకొచ్చింది

కబురు సినిమా అక్టోబర్ 23..
**రజనీకాంత్** మాట వల్ల కెరీర్ పరంగా తన ఆలోచనలో మార్పొచ్చిందని సూర్య అన్నారు. తన కొత్త సినిమా 'కంగువా' ప్రచారంలో భాగంగా ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ సంగతి చెప్పారు. "కొన్నాళ్ల క్రితం నేను, రజనీకాంత్ సర్ విమానంలో ప్రయాణించాం. పలు విషయాలపై చర్చించుకున్నాం. 'మీలో స్టార్ మాత్రమే కాదు మంచి నటుడున్నాడు. అందుకే యాక్షన్, కమర్షియల్ చిత్రాలకే పరిమితమై కంఫర్ట్ జోన్‌లో ఉండకండి. అన్ని రకాల సినిమాల చేయడానికి ప్రయత్నించండి' అని అన్నారు. ఆయన మాట వల్లే 'సింగం'లాంటి యాక్షన్ ఫిల్మ్‌లో 'జై భీమ్'లాంటి లీగల్ డ్రామాలోనూ నటించగలిగా. 'రెండు చిత్రాల్లో వైవిధ్యం ఎలా చూపించావ్' అని నా కుమార్తె కూడా చాలా సార్లు అడిగింది" అని అన్నారు.



### రోలెక్స్ క్రేజ్ ఊహించలేదు

"విక్రమ్'లో నేను పోషించిన రోలెక్స్ పాత్ర చిత్రీకరణ ఒక్క పూటలోనే పూర్తయింది. ఆ క్యారెక్టర్‌కు నేను ఊహించిన దానికంటే ఎక్కువ క్రేజ్ రావడం ఆనందంగా ఉంది. దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఆ పాత్ర ఆధారంగా పూర్తి స్థాయి సినిమా మనెందుకు చేయకూడదు? అని అడిగాడు. దాని గురించి, మరోవైపు 'ఇరుంబు కై మాయావి' ప్రాజెక్టు గురించి ఒకట్రెండు సార్లు చర్చించుకున్నాం. కానీ, ఇద్దరం వేర్వేరు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాం. సమయమే దానికి సమాధానం ఇస్తుంది"

### 'సింగం' సిరీస్

"సింగం' సిరీస్‌లో మరో సినిమా ఎందుకు చేయట్లేదు? అని అజిత్ ఎప్పటి నుంచో అడుగుతున్నారు. దానికి దర్శకుడు హరి సమాధానం చెప్పాలి. నాకూ అందులో నటించాలని ఆసక్తిగా ఉంది. 'సింగం' చిత్రాలకు విశేష ప్రేక్షకాదరణ దక్కింది. టైటిల్‌ని వినియోగించుకుని సింగం 4, సింగం 5 అంటూ వరుసగా సినిమాలు చేయకుండా వాళ్ల అంచనాలకు తగ్గ కథలు అందిస్తాం"

### కొత్త ప్రపంచాన్ని పరిచయం చేసే 'కంగువా'

"కంగువా' స్క్రిప్టును డైరెక్టర్ శివ చెప్పినప్పుడే నేను కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టబోతున్నా అని అనిపించింది. లార్జర్ దేన్ లైఫ్ 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్', 'కల్కి 2898 ఏడీ'లాంటి సినిమాలు ఇప్పటికే చూశాం. ఆ విషయంలో కోలీవుడ్‌లో 'కంగువా'తో మేం తొలి అడుగేశాం అనుకుంటున్నా. తమిళ్‌లో ఇప్పటివరకూ ఇలాంటి సినిమా రాలేదు" అని సూర్య తెలిపారు. ఈ మూవీ నవంబరు 14న విడుదల కానుంది. త్రీడీలోనూ రిలీజ్ కానుంది.

# నా మార్గమే సరైందని నిరూపించింది పురస్కారం

కబురు సినిమా అక్టోబర్ 23..
"చిత్రపరిశ్రమలో మంచి స్థాయిలో ఉండి విజయాన్ని అందుకోవడమే విమర్శకులకు నేనిచ్చే సమాధానం" అని అంటోంది కథానాయిక నిత్యామేనన్. సినిమాల్లో పక్కింటి అమ్మాయిలా ఉండే పాత్రల్ని పోషిస్తూ తన సహజమైన నటనతో అభిమానుల్ని అలరిస్తుంటుంది. కథల ఎంపికలో ప్రత్యేకతను చూపించే ఈ భామ.. ఇటీవలే ఉత్తమ నటిగా జాతీయ అవార్డును అందుకొని అందరి ద ృష్టినీ ఆకర్షించింది. కానీ నిత్యకు జాతీయ పురస్కారం రావడంపై కొన్ని విమర్శలు వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిత్య ఈ విమర్శల గురించిన సంగతులతో పాటు కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది.
ఇప్పటికీ ఈ సినిమాకు జాతీయ అవార్డును అందుకోవడంపై విమర్శలు వస్తూనే ఉన్నాయని తెలుసు. నాకు ఈ అవార్డు వచ్చినప్పుడు నేను జ్యూరీలోని కొంతమంది సభ్యులను కలిశాను. కేవలం ఇది సినిమాకు మాత్రమే ఇచ్చిన అవార్డు కాదు. నాలో ఉన్న కళాకారిణికి ఇచ్చిందని అప్పుడర్థమైంది. అయినా నేను కెరీర్‌లో ఎప్పుడూ కష్టమైన మార్గాన్నే ఎంచుకుంటాను. అందుకే ఇలాంటి అవార్డును గొప్పగా భావిస్తాను. కొన్ని సార్లు పరిశ్రమలో నేను నంబర్ వన్ కాలేనప్పటికీ.. ఆ పాత్రలతో పేరు ప్రఖ్యాతులను పొందలేనని తెలిసినా కొన్ని సినిమాల్లో నటించడానికి అంగీకరించాను. కానీ ఈ పురస్కారం నా మార్గం కష్టతరమైనా..సరైనదని నిరూపించింది".

### స్టార్ కావాలని ఎప్పుడూ అనుకోలేదు

"నటీనటులపై విమర్శలు రావడమనేది సహజం. మీ కంటే మెరుగ్గా పని చేసే వ్యక్తులు మాత్రమే మిమ్మల్ని అభినందిస్తుంటారు. ఏమీ సాధించలేని వ్యక్తులే మిమ్మల్ని విమర్శిస్తుంటారు. కానీ..చిత్రపరిశ్రమలో ఏదైనా సాధించడం అంత సులభం కాదు. ఇక్కడ ఎదగడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఇలా కొన్ని రోజులు గడిచాక.. మిమ్మల్ని విమర్శించే వారి మాటలు పనికిరావని అర్థమవుతుంది. నేను ఎప్పుడూ స్టార్‌గా ఎదగాలని పరిశ్రమలో అడుగుపెట్టలేదు. నేను ఇక్కడ మంచి స్థాయిలో ఉండటమే విజయం అని భావిస్తున్నాను. అదే విమర్శకులకు సమాధానం చెప్తుంది".

### కథ అర్థం కాకపోతే నటించను

"నేను పాత్రల్ని ఎంచుకునే ముందు.. అందులో నేను



నటించగలనా? అది వ్యక్తిత్వానికి సరిపోతుందా? అనేదే చూస్తాను. కానీ సినిమా వర్కవుట్ అవుతుందా లేదా అనేది నాకు అవసరం లేని విషయం. సామాజిక బాధ్యత ఉన్న వ్యక్తిగా ప్రజలపై ప్రభావం చూపే పాత్రల్నే ఎంచుకోవడానికి ప్రయత్నిస్తాను. కథ ఏదైనా విన్నప్పుడు అది నాకు అర్థం కాకపోతే.. నేను చేయలేనని చెప్పేస్తాను. మనం ఎంచుకునే ప్రతి పాత్రతో 100శాతం సంబంధం కలిగి ఉండాలని ఏం లేదు. కొన్ని సార్లు కెరీర్‌లో ఇప్పటి వరకూ నటించని పాత్రలు కూడా పోషించాల్సి వస్తుంది. ప్రేక్షకులపై సానుకూల ప్రభావం చూపే సినిమాలు చేయడానికి నా వంతు ప్రయత్నం చేస్తాను. అది నాకు చాలా ముఖ్యం".

### మేకప్ మర్చిపోయి షూటింగ్‌కు

"సాధారణంగా సినిమాకు అందాన్నిచ్చేదే కథానాయికలు. కానీ నేను ఎప్పుడూ సినిమాల్లో నా లుక్స్‌కి, మేకప్‌కు ప్రాముఖ్యత ఇవ్వను. కొన్ని సార్లు ఏదో పరధ్యానంలో ఉండి మేకప్ వేసుకోవడం మర్చిపోయి షూటింగ్‌కు వెళ్లిన రోజులూ ఉన్నాయి. నా ద ృష్టిలో అందమనేది మనం వేసుకునే మేకప్‌తో వచ్చేది కాదు. నేను కొంత మందిలో వారి కళ్లలోనే అందాన్ని చూశాను. ఇన్నేళ్ల నా సినీప్రయాణంలో సినిమాకు నా వంతు ప్రయత్నంగా నేను ఏం చేయగలననేదే ముఖ్యం. అంతే కానీ.. ఎలాంటి దుస్తులు ధరించాను, మేకప్ వేసుకున్నానా..? లేదా అనేది పట్టించుకోను. చాలా సందరాల్లో సినిమాలో మీరు ఇలానే కనిపించాలని ఒత్తిడి చేసినా వాటికి ఎప్పుడూ లొంగలేదు. 'మీరు బరువు పెరిగారు' అనే మాటలు కూడా వినిపిస్తూనే ఉంటాయి. ఇక్కడ ఎవరైనా ఏదైనా చేసినప్పుడు 'మీరు చాలా బాగా చేస్తున్నార'ని చేతులతో చప్పట్లు కొట్టి చెప్పగలిగేవారు చాలా తక్కువ".

### గోల్డెన్ వీసా'ని ఇంకా ప్రకటించ లేదు

"ప్రస్తుతం ధనుష్‌తో కలిసి 'ఇడ్లీ కడై' అనే చిత్రంలో నటిస్తున్నాను. దీంతో పాటు విజయ్ సేతుపతి సరసన ఓ కామెడీ చిత్రంతో రాబోతున్నాను. నేను ఇంతకు ముందు చేసిన దానికి భిన్నమైన జానర్ ఇది. దర్శకుడు పాండియరాజ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో నటించడానికి చాలా ఉత్సాహంగా ఉన్నాను. దీంతో పాటు ఈ ఏడాది చివర్లో 'గోల్డెన్ వీసా' అనే మరో చిత్రాన్ని కూడా ప్రారంభిస్తున్నాను. దీన్ని ఇంకా మేము ప్రకటించలేదు. చిత్రీకరణ పూర్తయిన 'కాదల్కి నేరమిల్లై' బహుశా ఈ ఏడాది చివర్లో విడుదల కావొచ్చు".

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com